


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**పేదల పెన్నిధి ఫెర్రర్..**

సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి

- వివరాలు 4 లో.



## భూములకు భద్రత..

# రైతుకు భరోసా

- ఇక రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు
- వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ
- వచ్చే మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాలు
- 1.37 లక్షల ఎకరాలు ఇనాం 22ఏ నుంచి తొలగింపు
- ఆటో మ్యూటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం
- గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు
- పూర్తిగా ప్రక్షాళన చేసి వివాదాలను పరిష్కరిస్తున్నాం
- వారసత్వ భూముల విషయంలోనూ సంస్కరణలు
- మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి చేస్తాం
- 'మీ భూమి-మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



*రైతుల భూములకు భద్రత కల్పిస్తూ రికార్డులు తారుమారు చేయలేని విధంగా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. రాష్ట్రంలో భూ సమస్యలు ఉత్పన్నం కాకుండా శాశ్వత పరిష్కారం చూపు తున్నాం. గత ప్రభుత్వంలో నాశనమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షా ళన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసి ప్రసంగించారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. ఆటో మ్యూటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకు న్నట్లు వివరించారు. భూ వివాదాలు ఉండే గ్రామాలను కలెక్టర్లు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.*

2



## అమరావతి

# అన్‌స్టాపబుల్



- ఎంతమంది సైకోలు వచ్చినా ఆగదు
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని కుట్రలు చేస్తున్నారు
- అధికారం ఉంటే విధ్వంసం.. లేకుంటే బెదిరింపులు
- రాజధానికి రూ.2 లక్షల కోట్లని ప్రచారమూ చేస్తున్నారు
- నాడు రైతులు, మహిళలను చిత్రహింసలకు గురిచేశారు
- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చివరకు న్యాయమే గెలిచింది
- సూరేపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

3

# పిల్లలకు సోషల్‌మీడియా నియంత్రణకు చట్టం

**అధ్యయనం చేసి విధివిధానాలు రూపొందించాలి**

**మహిళలపై విద్వేష వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు ❑ మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్**

*సోషల్ మీడియాకు 13 ఏళ్ల లోపు బాలలను దూరంగా ఉంచేందుకు విధివిధానాలు తయారు చేసి చట్టాన్ని సిద్ధం చేయాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధి విధానాల తయారు, చట్టం రూపకల్పనపై ఉండవల్లి నివాసంలో మంత్రుల బృందం సమావేశమైంది. వివిధ దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని లోకేష్ సూచించారు. సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.*



4

## గూగుల్ మెగా ప్రాజెక్టు

# మైలురాయి

- 28న విశాఖలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



6

## ఆధ్యాత్మికం, అభివృద్ధిలో

# అంతర్వేది వర్ధిల్లాలి



- పవిత్ర క్షేత్రంలో నీటి సమస్యకు చెక్
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- వర్చువల్‌గా మంచినీటి పథకం ప్రారంభం

5

## ఆడవాళ్ల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు

7



- తండ్రి ఆచూకీ తెలియక ముందే సీఎం పదవి కోసం సంతకాలు
- ఒక్క అవకాశం ఇస్తే విధ్వంసం సృష్టించావు
- జగన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్న ఫైర్

## హజ్‌యాత్రకు పకడ్బందీగా ఏర్పాట్లు

6



- మంత్రి ఫరూక్ ఆదేశం
- విజయవాడలో సమీక్ష

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ముందడుగు

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



9

# భూములకు భద్రత..
# రైతుకు భరోసా

- ఇక రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు
- వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ
- వచ్చే మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాలు
- 1.37 లక్షల ఎకరాలు ఇనాం 22ఏ నుంచి తొలగింపు
- ఆటో మ్యూటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం
- గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు
- పూర్తిగా ప్రక్షాళన చేసి వివాదాలను పరిష్కరిస్తున్నాం
- వారసత్వ భూముల విషయంలోనూ సంస్కరణలు
- మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి చేస్తాం
- 'మీ భూమి-మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



బాపట్ల(చైతన్యరథం): రాష్ట్రంలో భూ సమస్యలు ఉత్పన్నం కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆటో మ్యూటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలు పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామం, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫొటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించు కున్నాడు. ఇందుకోసం వందల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతినెలా నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు.

### మార్చి నాటికి రీ సర్వే పూర్తి

భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం. ఈ జనవరి నుంచి మార్చి వరకు 21.23 లక్షల కొత్త పాసుపుస్తకాలు ఇచ్చాం. ఈ నెలలో 356 గ్రామాల్లో 1,56,433 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. జూలై నాటికి మరో 9 లక్షల పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. 11,099 గ్రామాల్లో కొత్తగా ఇవ్వాల్సిన 80 లక్షలు పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పంపిణీ చేస్తాం. 1.10 కోటి మందికి పాస్ పుస్తకాలు ప్రజలకు అందిస్తాం.కరెన్సీకి వాడే టెక్నాలజీనే పాస్ పుస్తకాలకూ వాడుతున్నాం. భవిష్యత్‌లో ఎవరూ రికార్డులు తారుమారు చేయలేరు. రాజీలేకుండా మూడుసార్లు పట్టాదారుకు చెప్పి ఈకేవైసీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. క్యూఆర్ కోడ్ పెట్టాం. రికార్డుల లాకర్ సిస్టమ్ తెచ్చాం. దీని ద్వారా భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి తమ భూముల రికార్డులు లాక్ చేసుకోవచ్చు. రికార్డ్ లాకింగ్ అనేది రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు.



### లక్షలాది ఎకరాలకు విముక్తి

"1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసు కున్నాం. అలాగే ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించేందుకు 2019 లోనే ఆర్డినెన్స్ తెచ్చాం. 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టాపొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం దాదాపు 75లక్షల పేద కుటుంబాలకు వరంగా మారనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని.. నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకు నేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. 22-ఏ నిషేధిత భూముల జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నాం.గత ప్రభుత్వంలో 14 లక్షల ఎకరాల పట్టా భూములను 22ఏలో పెడితే గుర్తించాం. 22ఏపై కలెక్టర్ అధికారాలు వికేంద్రీకరి స్తున్నాం. జేసీ, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు బదలా యించాలని నిర్ణయించాం. దీంతో సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. వెబ్‌ల్యాండ్ తప్పులు సుమోటో గా సరిదిద్దే లా ఆర్డీవోలు, తహశీల్దారులకు అధికారం ఇస్తాం. ఇప్పటికి 13.59 లక్షల ఎకరాల భూమి ఫ్రీ హోల్డ్ కింద ఉంది. ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాల భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేస్తున్నాం. భూ వినియోగ మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్ల సేవలను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.

### 9 లక్షల భూ లావాదేవీలు ఆటో - మ్యూటేషన్

జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలు ఆటో-మ్యూటేషన్ చేశాం. సేల్, బహు మానం, పార్టీషన్ డీడ్స్‌లో 100 శాతం ఆటో-మ్యూటేషన్ తీసుకొచ్చాం. పట్టణ ప్రాంతంలోని ఆస్తులను కూడా ఆటోమ్యూటేషన్‌లోకి తీసుకువచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండకూడదు. ఆస్తి అమ్మితే నేరుగా మీ ఇంటికే పాస్ బుక్ వస్తుంది. ఆటోమ్యుటేషన్ తో పాటు, పాస్ బుక్ కూడా ప్రింట్ చేసి నేరుగా యజమానికి ఇంటికి అధికారు లు పంపాలి. వారసత్వంగా వస్తున్న భూముల విషయంలోనూ సంస్కరణలు తెచ్చాం. రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడి ఆస్తులకు రూ.1,000తోనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం తెచ్చాం. రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి ఎదురు చూడకుండా స్లాట్ బుకింగ్ విధానం తెచ్చాం. ప్రభు త్వం కంటిన్యూ అయి ఉంటే ఇలాంటివన్నీ ఎప్పుడో అమల్లోకి వచ్చేవి. కుటుంబసభ్యులతో ఆస్తి వివాదాల విషయంలో పంతా లకు పోవద్దు. కన్నతల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి ఆదర్శం కాదు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి. పొలం గట్లు దగ్గర ఒక సెంటు కోసం కొట్లాడుకుని పోలీస్ స్టేనషన్ల చుట్టూ తిరుగుతుంటారు. కక్షలకు దూరంగా ఉండి గౌరవంగా బతుకుదాం. భూ వివాదాలు ఉండే గ్రామాలను కలెక్టర్లు గుర్తించి

- (మిగతా వివరాలు 3లో)






చైతన్యరథం

## ఎంతమంది సైకోలు వచ్చినా

# అమరావతి ఆగదు



- రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని కుట్రలు చేస్తున్నారు
- అధికారం ఉంటే విధ్వంసం.. లేకుంటే బెదిరింపులు
- నాడు మూడు రాజధానులు.. నేడు మావిగన్ నాటకాలు
- అమరావతికి రూ.2 లక్షల కోట్లని ప్రచారం చేస్తున్నారు
- ఆ పేరే చెప్పడానికి ఇష్టపడని వ్యక్తికి పాలించే అర్హత లేదు
- నాడు రైతులు, మహిళలను చిత్రహింసలకు గురిచేశారు
- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చివరకు న్యాయమే గెలిచింది
- సాక్షి పత్రికలో వ్యక్తిత్వ హననం మరిచిపోయారా?
- మాది న్యాయబద్ధ పాలన.. ప్రజాస్వామ్యాన్ని కాపాడతాం
- తల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తికి మహిళలపై మాట్లాడే అర్హతుందా?
- సూరేపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

బాపట్ల(చైతన్యరథం): అమరావతి పేరు పలకడం కూడా ఇష్టపడని వ్యక్తికి పాలించే అర్హత ఎక్కడిది? జగన్ లాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజక వర్గంలో మీ భూమి-మీ హక్కు సభలో ఆయన ప్రసంగించారు. మొన్నటివరకూ మూడు రాజధానులు.. ఇప్పుడు మావిగన్ అంటున్నారు. విజయవాడ, గుంటూరు సమీపంలో రాజధాని కట్టేందుకు నేను ఇచ్చిన పిలుపుతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమి స్వచ్ఛందంగా ఇచ్చారు. దేవతల రాజధాని అమరావతి. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అన్ని ప్రార్థనాలయాల్లో పవిత్రమైన నీరు, మట్టి తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. హైకోర్టు, సుప్రీంకోర్టు అమరావతికి మద్దతుగా నిలిచాయి. 2019కి ముందు బాబాయిని చంపి ఆ నేరాన్ని నాపై వేశాడు. నా చేతిలో కత్తి పెట్టి సాక్షి పత్రికలో తప్పుడు కథనం రాశారు. అమరావతిపై కక్ష గట్టి రైతుల త్యాగాలకు విలువ లేకుండా చేశారు. అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షలు ఖర్చు అని అసత్య ప్రచారం చేస్తున్నాడు. అమరావతి పేరు చెప్పడానికి కూడా ఇష్టపడని వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు. మహిళా రైతులను ఇబ్బందులు పెట్టారు. మహిళలు స్నానాలు చేస్తుంటే డ్రోన్‌లతో చిత్రీకరించారు. వారిని జుట్టు పట్టుకుని బయటకు లాగారు. లాఠీలతో కొట్టారు. న్యాయస్థానం టూ దేవస్థానం కార్యక్రమం చేపడితే రోడ్డుపై భోజ నం చేయనివ్వకుండా హింసించారు. అమరావతి నుంచి అరసవిల్లి వెళ్లాలంటే వారిపై దౌర్జన్యం చేశారు. మహిళల గురించి, తన సతీమణి గురించి వ్యక్తిగత దూషణలు చేశారు. గత ఐదేళ్లలో మహిళలను హింసించిన వాళ్లకు మహిళల గౌరవం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమరావతి మహిళలు వీరోచితంగా పోరాడారు. చివరకు న్యాయం గెలిచింది. అమరావతి అజరామరం. అమరావతే ఏపీ రాజధాని అని రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు 49 రాజకీయ పార్టీలు సపోర్ట్ చేస్తే ఒకే ఒక్క సైకో పార్టీ సపోర్ట్ చేయలేదదని గుర్తుచేశారు.

### అప్పుడు విధ్వంసం.. ఇప్పుడు బెదిరింపులు

"నాడు ఐదేళ్లు అధికారంలో ఉండి విధ్వంసం సృష్టించారు.. అధికారం పోయాక బెదిరిస్తున్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడికి యత్నించారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక విచారణలు చేసి అందర్నీ పట్టుకొస్తానని బెదిరిస్తున్నాడు. సాక్షి పత్రికలో రాసిన రాతలు, మహిళలపై చేసిన వ్యక్తిత్వ హననం మరిచిపోయారా? రాజకీయ పార్టీ లేకపోతే జగన్ ఇంట్లో నుంచి బయటకు రాగలరా? రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని కుట్ర చేస్తున్నారు. మాది న్యాయబద్ధ పాలన..ప్రజాస్వామ్యాన్ని కాపాడతాం. ప్రజలకు ఇబ్బందులు వస్తే ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాను. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగన్‌రెడ్డి అప్పుడ ప్పుడు రాష్ట్రానికి వచ్చి బెదిరించి పారిపోతాడు. ఇలాంటి నేతలు మనకు అవసరమా? 50 మందిని పోగేసుకొచ్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులను అరెస్ట్ చేయడం కష్టం కాదు. చట్ట ప్రకారమే వెళతాం. ఏ తప్పూ చేయని నన్ను నోటీస్ కూడా ఇవ్వకుండా జైల్లో పెట్టాడు. ఇలాంటి నేతలను ప్రోత్సహిస్తే ఎవరికీ రక్షణ ఉండదు..భవిష్యత్ ఉండదు. అందరి జీవితాలు బాగుండాలంటే ఇలాంటి వ్యక్తులను మర్చిపోవాలి. ఏమారితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు.

# భూములకు భద్రత.. రైతుకు భరోసా

(2వ పేజీ తరువాయి)

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

### సూర్యలంక బీచ్‌ను మినీ గోవాగా అభివృద్ధి చేస్తాం

"ప్రతీ వ్యక్తికి సంక్షేమం, అభివృద్ధి ఎలా అందుతోంది, అధికారులు ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నారో సమాచారం తెప్పిస్తున్నాం. ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నాం. కుల, మత, ప్రాంతాల వారీగా రాజకీయాలు చేస్తే అభివృద్ధి ఉండదు. గత ఐదేళ్లూ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజానికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను మరో గోవాగా తయారుచేస్తాం. ఈ ప్రాంతంలో టూరిజాన్ని ప్రోత్సహించడం వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఇక్కడి ప్రజల ఆదాయం పెంచడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సముద్రపు నాచు సీవీడ్ ద్వారా మత్స్యకారులు స్థానికులకు అదనపు ఆదాయం వస్తుంది. మత్స్యకారుల జీవనోపాధికి నష్టం రాకూడదు. మన సముద్ర జలాలపై మత్స్యకారులదే హక్కు. ఇతర ప్రాంతా ల జాలర్లు వస్తే ఉపేక్షించేంది లేదు. గత ప్రభుత్వంలో 217 జీవో ద్వారా స్థానిక నీటి వనరుల్లో చేపల పెంపకానికి మత్స్యకారులను దూరం చేశారు. మేం అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేసి మత్స్యకారుల జీవనానికి సహకరించామని తెలిపారు.




### వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి హామీలు


"రాష్ట్రం బాగుండాలంటే కూటమి ప్రభుత్వం సుదీర్ఘంగా అధికారంలో ఉండాలి. త్వరలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం నా అదృష్టంగా భావిస్తు న్నాను. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు అంతా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఉద్యోగులకు అండగా ఉంటాం. వేమూరు నియోజక వర్గంలో తుంగభ్రద డ్రెయిన్‌పై బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నాం. కొల్లూరు ఫ్రీ రోడ్డుపై హెచ్‌ఎల్‌బీ నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయి స్తాం. భట్టిప్రోలు, పెసలకం రోడ్డుపై కల్వర్టు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తాం. రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. లంక గ్రామాలు కోతకు గురికాండా చర్యలు తీసుకుంటాం. అలాగే వేమూరులో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో పెద్దఎత్తున పరిశ్ర మలు స్థాపించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పీ4 కింద రోడ్డు నిర్మాణానికి యాజలి గ్రామానికి చెందిన సత్యనారాయణ రాజు రూ.కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసా ద్, కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నరేంద్ర వర్మ, సీఎస్ సాయి ప్రసాద్, ఎంపీ కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







◆ పీ4 కు కోటి విరాళం




బాపట్ల నియోజకవర్గం యాజిలికి చెందిన గుండ్రెడ్డి సత్యనారాయణ పీ4 కింద తన స్వగ్రామంలో రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల చెక్కును సీఎం చంద్రబాబుకు అందించారు.



## పెళ్లి వేడుకల్లో సీఎం చంద్రబాబు

గుంటుపల్లిలో కొర్లపాటి మేరీ, విజయ్‌కుమార్ కుమార్తె వివా హ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సీఏ కన్వెన్షన్‌లో జరిగిన పెళ్లికి హాజరై నూతన వధూవరులు ప్రశాంతి, రాజేష్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి

- విధి విధానాలతో ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి
- రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- మహిళలపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): సోషల్ మీడియాకు 13 సంవత్సరాల లోపు బాలలను దూరంగా ఉంచడంపై విధివిధానాలు తయారు చేసి ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాల్సిందిగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేం దుకు విధివిధానాల తయారీ, చట్టరూప కల్పనపై ఉండవల్లి నివాసంలో మంత్రుల బృందం గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ప్రతినిధులు, అధికారు లతో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా దుష్ప్రభావానికి లోనుకాకుండా 13 నుంచి 16 ఏళ్ల పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్‌ను అందుబాటులో ఉంచే విధంగా విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవ హరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్‌పై ఇతర రాష్ట్రాలు,దేశా ల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారు లు అధ్యయనం చేయాలని సూచించారు.

### ఆ దేశాల్లో విధానాలను అధ్యయనం చేయాలి

పిల్లలను సెన్సిటివ్ కంటెంట్‌కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలి యా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానా లను అధ్యయనం చేయాలని సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండు సార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

మహిళల భద్రతపై స్వయం సహాయ సంఘాల మహిళలకు కూడా అవ గాహన కల్పిస్తామని తెలిపారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్‌తో కూడిన ఏజ్ టోకెన్‌ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్ర ప్రభుత్వ చట్ట పరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్‌ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు తమవంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఐటీ చట్టంలోని సెక్షన్- 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగల పూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, జీఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), అదిరాజ్ సింగ్ రానా ఎస్పీ సైబర్ క్రైమ్, పి.కిరణ్‌కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదనరావు (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్,ఐ డపీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, మెటా డైరక్టర్ నటాషా జోగ్, యూట్యూబ్ పబ్లిక్ పాలసీ మేనేజర్ మీరా స్వామి నాథన్, ఎక్స్ పబ్లిక్ పాలసీ ప్రొఫెషనల్ జప్రీత్ గ్రెవల్, షేర్ చాట్ పాలసీ హెడ్ తమోగా గోస్వామి, జోష్ ప్రాసెస్ మేనేజ్మెంట్ రామానుజన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ఫెర్రర్..

## సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి



అమరావతి(చైతన్యరథం): 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ద్వారా వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ట్వీట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని బలహీ న, వెనుకబడిన వర్గాలకు చెందిన 25 లక్షల మంది పేదల పురోగతికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మానవతా దృక్పథంతో సేవలందిస్తోన్న ఆర్‌డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. స్పెయిన్ దేశం నుంచి వచ్చి రాయలసీమ ప్రజలకు ఎంతో మేలు చేసి వారికి ఆరాధ్యనీయులయ్యారు. పేద ల్లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఓ స్ఫూర్తి నింపారని పేర్కొన్నారు.

### పేదల కోసం జీవితాన్నే అంకితం చేశారు: లోకేష్

పేదల అభ్యున్నతికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీ యుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయన సేవాస్ఫూర్తిని స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయమని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం నిరంతరం శ్రమించి, వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాత్ముడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడా రు. ఆయన చేసిన సేవలు సమగ్ర గ్రామీణాభివృద్ధికి ఒక ఆదర్శ మోడల్‌గా నిలిచాయని కీర్తించారు. పేద ప్రజలకు దేవుడిచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవాస్ఫూర్తికి జోహార్లు. అర్ధ శతాబ్దం క్రితం తెలుగు నేలపై అడుగుపెట్టి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆరంభించి అనంత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్పత్రులు, విద్యాలయాలు, స్వయం సహాయక సంఘాలు, క్రీడామైదానాలు, నిరుపేదలకు పక్కాగృహాల నిర్మాణంతో ప్రగతి ప్రదాతగా నిలిచా రని ప్రశంసించారు. ఈ ఏడాది ఫాదర్ ఫెర్రర్ జయంతి కానుకగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిని సాధించి ప్రజలకు నిరంతరా యంగా ఆర్డీటీ సేవలు అందేలా కృషి చేశామని చెప్పుకొచ్చారు. నిస్వార్థ సేవతో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించి ఉండే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌ని స్మరిస్తూ నివాళు లర్పించారు.

# ఆధ్యాత్మికత, అభివృద్ధితో అంతర్వేది వర్ధిల్లాలి

- పవిత్ర క్షేత్రంలో నీటి సమస్య ఉండకూడదు
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- రాజోలు పరిధిలో అభివృద్ధి పనులకు వర్చువల్‌లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అంతర్వేది మంచినీటి పథకం ప్రారంభం



అమారావతి(చైతన్యరథం): ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు..అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి. మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి. భవిష్య త్తుపై నమ్మకం కలిగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అంతర్వేదిలాంటి పవిత్ర ప్రాంతంలో అభివృద్ధి, ఆధ్యాత్మికతతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ పుణ్యభూమి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు. గురువారం రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఓఎన్‌జీసీ నిధులు రూ.5 కోట్లతో 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ల ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే దేవవరప్రసాద్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఈఎన్సీ గాయత్రి పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో ఈ రోజున మీ అందరి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. జల్‌జీవన్ మిషన్ నిధులతో అంతర్వేది దేవస్థానం, అంతర్వేదికర, పల్లెపాలెం, గొంది గ్రామ పంచాయతీల పరిధిలో 13 గ్రామాలకు చెందిన 30 వేల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ.17.33 కోట్లతో నిర్మించిన సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకాన్ని మీ అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ ప్రాజెక్టు 30 వేల మంది తీర ప్రాంత ప్రజల దాహార్తిని తీరు స్తుంది. దీనికోసం 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువును అభివృద్ధి చేసి దానికి అనుబంధంగా 3 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి సామ ర్థ్యం కలిగిన రాపిడ్ శాండ్ ఫిల్టర్ ప్లాంటు, వాటర్ ట్యాంక్ నిర్మిం చాం. ఈ ప్రాజెక్టుని అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని ఈ వేసవిలోపు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశామని వివరించారు. ఈ పథకం కోసం గన్నవరం కాలువ నుంచి పంపింగ్ ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువులో స్టోరేజీ చేయనున్నామని తెలిపారు. గతంలో 12 కిలోమీటర్ల దూరంలో అంతర్వేదిపాలెం రక్షిత తాగునీటి పథకం నుంచి ఈ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఇబ్బందులు తలెత్తేవి. 30 ఏళ్లుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ కష్టాలు పూర్తిగా తొలగిపోతాయి. అంతర్వేది సమగ్ర రక్షిత తాగునీటి పథకం ద్వారా పూర్తి స్థాయిలో మీ అవసరాలకు తగిన విధంగా స్వచ్ఛ జలాలు సరఫరా చేసే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం

రూ.5 కోట్ల ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో గుడిమెల్లంక వద్ద ఏర్పాటు చేయనున్న 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ల ఏర్పాటు పనులు ప్రారంభించాం. ఈ పనులు పూర్తయితే గుడిమెల్లంక రక్షిత తాగునీటి పథకం సామ ర్థ్యం మెరుగుపడుతుంది. 29 గ్రామాల పరిధిలో సుమారు లక్షా 20 వేల మందికి పూర్తిస్థాయిలో తాగునీరు అందుతుంది. అలాగే పల్లెపండగ 2.0 కూడా ఇదే రాజోలు నియోజకవర్గం నుంచి ప్రారంభించాం. అదేరోజు శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధ్యయనం చేసి 35 రోజుల్లో రూ.20.77 కోట్లతో డ్రెయిన్ ఆధు నికీకరణ పనులకు ముక్కోటి ఏకాదశి రోజున శ్రీకారం చుట్టాం. గౌరవ ప్రధాన మంత్రి మోదీ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యాలను ముందుకు తీసుకువెళతామని తెలిపారు.

## లోకేష్ చొరవతో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్

**25, 26 తేదీల్లో మంగళగిరిలో నిర్వహణ**

**ఎల్ఈడీ స్క్రీన్లపై మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం**

మంగళగిరి(చైతన్యరథం): యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు,క్రికెట్ అభిమానులకు ప్రత్యేక అనుభూతిని అందించేందుకు మంత్రి నారా లోకేష్ గారి చొరవతో మంగళగిరిలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేయనున్నారని నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు బోగి వినోద్ తెలిపారు. ఈఫ్యాన్ పార్క్‌ను ఏప్రిల్ 25, 26 తేదీలలో మంగళగిరి పట్టణ టిడ్కో గృహ సముదాయం వద్దగల పార్క్‌లో ఘనంగా నిర్వహించనున్నారని వివరించారు. ఈ సందర్భంగా భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారంతో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రదర్శించనున్నారని తెలిపారు. కుటుంబసభ్యులు, యువత, క్రికెట్ అభిమానులు అందరూ కలిసి ఉత్సాహభరిత వాతావరణంలో మ్యాచ్‌లను వీక్షించేలా ప్రత్యేకఏర్పాట్లు చేస్తున్నారని, యువతలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, క్రీడల పట్ల ఆసక్తిని మరింతగా పెంచే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగపడనుందని తెలిపారు. మంగళగిరి ప్రజలు, ముఖ్యంగా క్రికెట్ అభిమానులు ఈ ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





వేమూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం

## లోకేష్‌ను కలిసిన మంత్రి మండిపల్లి

అమరావతి(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'యువగళం' కార్యక్రమానికి సంబంధించిన పుస్తకాన్ని అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో 'యువగళం' ఒక శక్తివంతమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏర్పడిన జిల్లాలు, ప్రస్తుత పరిస్థితులు గురించి చర్చించారు. ఈ సమావేశంలో



రాష్ట్రంలోని రవాణా, ఆర్టీసీ మరియు క్రీడా శాఖలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఆర్టీసీ సంస్థ బలోపేతం, సేవల విస్తరణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అదేవిధంగా ప్రమాదాలను అరికట్టే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రైవర్లకు కఠిన శిక్షణ, వాహనాల సాంకేతిక తనిఖీలు, రోడ్డు భద్రతా నియమాల కట్టుదిట్టమైన అమలు, ప్రజల్లో ట్రాఫిక్ అవగాహన పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. క్రీడా రంగంలో వసతుల విస్తరణపై కూడా చర్చించారు.

చైతన్యరథం

# విశాఖ ఐటీ చరిత్రలో 'గూగుల్' శకం

- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి
- 'సిటీ ఆఫ్ డెస్టినీ' ఇక గ్లోబల్ ఏఐ సిటీ
- మెగా డేటా సెంటర్ ఏర్పాటుకు 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధికారిక ప్రకటన

విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో అద్భుతం సాకారం కాబోతోంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ తన మెగా డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఈ నెల 28న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేస్తారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు.

ఇప్పటివరకు 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా పేరొందిన విశాఖపట్నం ఇకపై ప్రపంచ స్థాయి గ్లోబల్ ఏఐ సిటీగా అవతరించబోతోంది. దేశంలోనే తొలిసారిగా 1 గిగావాట్ ఏఐ హబ్‌గా విశాఖ రూపుదిద్దుకోవడం ద్వారా ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది.

**చంద్రబాబు విజన్.. లోకేష్ కృషి**

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దార్శనికత, సాంకేతికతపై వున్న స్పష్టమైన విజన్ వల్లే గూగుల్ వంటి సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని కొనియాడారు. ఐటీ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, పట్టుదల, వేగవంతమైన నిర్ణయాల వల్లే ఈ భారీ పెట్టుబడి సాధ్యమైందన్నారు.

**ఉత్తరాంధ్ర దశ మారబోతోంది**

ఈ మెగా ప్రాజెక్టుతో కేవలం ఐటీ రంగమే కాకుండా రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. ఉత్తరాంధ్ర మొత్తం ఒక టెక్నాలజీ హబ్‌గా మారి ఇక్కడి యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు ఇంటి ముందే



లభిస్తాయని పల్లా ధీమా వ్యక్తం చేశారు.

కొన్ని ప్రతికూల శక్తులు ఈ పెట్టుబడులను అడ్డుకోవాలని చూసినప్పటికీ చంద్రబాబు నాయకత్వంలో అన్ని అడ్డంకులను అధిగమించి అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. 'విజన్ ఆంధ్రప్రదేశ్'లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అత్యంత కీలకమైన ఘట్టంగా నిలిచిపోతుందని చెప్పారు.

పెట్టుబడి: సుమారు 15 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.35 లక్షల కోట్లు).

**విస్తీర్ణం: 601 ఎకరాలు.**

లక్ష్యం: 2028 జూలై నాటికి ఈ డేటా సెంటర్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది.

ఉపాధి: ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# హజ్‌యాత్రకు పకడ్బందీగా ఏర్పాట్లు

- మైనారిటీ మంత్రి ఫరూక్ ఆదేశం
- విజయవాడలో హజ్ ఏర్పాట్లపై సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు మొత్తం 2000 మంది యాత్రికులు బయలుదేరనున్నారని, అందులో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి ఏప్రిల్ 18, 19 తేదీలలో 352 మంది ప్రయాణికులు బయలుదేరనున్నారని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం గన్నవరం ఎస్ఎం కన్వెన్షన్ హాల్‌లో హజ్ క్యాంప్ – 2026కు ఏర్పాట్లపై మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ అధ్యక్షతన సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వ హయాం లో హైదరాబాద్ నగర నడిబొడ్డున అన్ని సౌకర్యాలతో హజ్ భవన్ నిర్మించడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో కూడా ఎంబార్కేషన్ కేంద్రం ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్‌పేయి దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువెళ్లడంతో ఏంబార్కేషన్ కేంద్రం మంజూరు అయిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ ప్రయాణికులకు ఎంబార్కేషన్ కేంద్రం మంజూరు చేయించారని తెలిపారు. పవిత్ర మక్కా యాత్ర హజ్‌కు వెళ్లే యాత్రికులందరికీ అన్ని రకాల మౌలిక సదుపాయాలతో విజయవాడలో హజ్ హౌస్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. విజయవాడ నుంచి హజ్‌కి వెళ్లే ప్రయాణికులు అందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం అందిసుందని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు చేరుకునే ప్రయాణికులందరికి ఏర్పాటు చేసే క్యాంప్‌లో హజ్ యాత్ర విజయవంతం కోసం అనుసరించాల్సిన నియమ నిబంధనలు వివరించాలని సూచించారు. విజయవాడ నుంచి మదీనాకు ప్రత్యేక విమానాల ఏర్పాటు, యాత్రికుల బోర్డింగ్ వివరాలను హజ్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించాల న్నారు ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించా రు. హజ్ వీసాలను త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కరెన్సీ మార్పిడి, హజ్ చెల్లింపుల కోసం క్యాంప్‌తో పాటు విమానాశ్రయం వద్ద తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అద నపు రుసుము లేకుండా మార్పిడి సౌకర్యం, డిజిటల్ బ్యాంకింగ్ మద్దతు అందించాలని ఆదేశించారు.

**ప్రత్యేకంగా బస్సులు నడపాలి**

హజ్ యాత్రకు వెళ్ళేందుకు విజయవాడకు చేరుకునే యాత్రికులు అందరూ క్యాంప్ నుంచి విమానాశ్రయానికి ఇబ్బం దులు లేకుండా చేరుకునేలా ప్రత్యేక ఏపీ బస్సులను నడపాలని ఆదేశించారు. క్యాంప్, విమానాశ్రయం వద్ద తగినంత మంది వైద్యులు, నర్సులను అందుబాటులో ఉంచి, ప్రయాణానికి ముందు తప్పనిసరి ఆరోగ్య పరీక్షలు, ఉచిత వ్యాక్సినేషన్లు అందించా లన్నారు. అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలన్నారు. హజ్ యాత్ర క్యాంప్ వద్ద తగినంత భద్రతా సిబ్బందితో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ఈ సమీక్షలో హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షుబ్లీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, హజ్ కమిటీ సభ్యులు, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి నేతన్నకూ 'ఉచిత విద్యుత్' అందాల్సిందే

- ఉచిత విద్యుత్‌తో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు
- మగ్గం కార్మికులకు రూ.720, మరమగ్గం కార్మికులకు రూ.1,860 ఆదా
- దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 15 వరకు గడువు
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి
- చేనేత, జౌళి, విద్యుత్ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో మంత్రి సవిత

విజయవాడ (చైతన్యరథం): అర్హులైన ప్రతి నేతన్నకూ ఉచిత విద్యుత్ ఫలాలు అందించాల్సిందేనని... ఇందుకు విద్యుత్, చేనేత, జౌళి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. చేనేతల్లో ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామస్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గురువారం విజయవాడలోని ఓ హోటల్లో విద్యుత్, చేనేత, జౌళి శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ చేనేతల కష్టాలను స్వయంగా చూశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి సైతం చేనేత కష్టాలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. అందుకే అధికారంలోకి కూటమి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ... నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రూ.150 కోట్ల వ్యయంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేతన్నలకు 500యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720, మరమగ్గం నేతన్నలకు రూ.1,860 ఆదా అవుతుందన్నారు.

**దరఖాస్తులకు ఈ నెల 15 గడువు**

విద్యుత్, చేనేత, జౌళి శాఖల అధికారులు ఉచిత విద్యుత్ పథకాన్ని సమన్వయంతో అమలు చేయాలని మంత్రి సవిత సూచించారు. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఈ నెల 15వ తేదీ దరఖాస్తులకు ఆఖరు గడువు అని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం చూపొద్దని పొరపాట్లు జరిగితే ఆయా జిల్లాల డీవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, లబ్ధిదారులకు అధికారులు వారధిగా ఉండాలన్నారు. చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇప్పటికే చేనేతలకు లబ్ధి కలిగించేలా వ్యక్తిగత పథకాలను ప్రారంభించామన్నారు. 50 ఏళ్ల నిండిన చేనేతలకు రూ.4వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు.



చేనేత, జౌళి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మూడు శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో చేనేత, జౌళి శాఖల కమిషనర్ రేఖారాణి, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ జిల్లాలకు చెందిన ఏడీలు, డీవోలు పాల్గొన్నారు.

## సినిమా చూపేంత సీన్ జగన్‌కు లేదు..

కాగా విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత స్పందిస్తూ... సీఎం చంద్రబాబుకు సినిమా చూపేంత సీన్ జగన్‌కు లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. పాదయాత్ర కాకపోతే జగన్ పొర్లు దండాలు చేసుకోవాలని సూచించారు. ఆయన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతికి అంగీకరించిన ఆయన ఆ తర్వాత మూడు ముక్కలాట ఆడారని, ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామాకు తెరతీశారన్నారు. అమరావతి ప్రాంత రైతులను, మహిళలను జగన్ తీవ్ర ఇబ్బందులపాల్జేశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్, ఆయన బ్యాచ్ ఎన్నో కుట్రలు పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

# బాలల హక్కుల పరిరక్షణ బృహత్తర బాధ్యత

- వారి ఆరోగ్యం, విద్య, వికాసం కోసం పాటుపడండి
- ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులకు సీఎం హామీ



అమరావతి (చైతన్యరథం): 'బాలల హక్కుల పరిరక్షణ ఒక బృహత్తరమైన బాధ్యత... వారి ఆరోగ్యం, విద్య, వికాసం కోసం నిస్వార్థంగా పాటుపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు' అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణరాజు పేర్కొన్నారు. కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబుని సెక్రటేరియట్‌లో కలిశారు. బాలల హక్కుల పరిరక్షణకు కమిషన్ చేస్తున్న కృషికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. కమిషన్ సభ్యులను ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి బాలల సంక్షేమం, అభ్యున్నతికి నిస్వార్థంగా కృషిచేసి సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలని ఆకాంక్షించారు. సీఎంను కలిసిన వారిలో కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, పద్మలత, డాక్టర్ నాగమానస, డాక్టర్ శ్రీనివాసమూర్తి, మందాల గంగ సూర్యనారాయణ, చల్లా మధుసూదనరావు ఉన్నారు.

# ఆడవాళ్ల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు

- తండ్రి ఆచూకీ తెలియక ముందే
- సీఎం పదవి కోసం సంతకాలు
- ఆయన చనిపోయినప్పుడు ఎక్కడున్నావు
- ఒక్క అవకాశం ఇస్తే విధ్వంసం సృష్టించావు
- అమరావతి మహిళలను మాటలతో వేధించావు
- జగన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్




అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డిపై వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఆడవాళ్ల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదన్నారు. 'పత్రిక గురించి మాట్లాడుతున్నావు.. నీ భార్య కూడా పత్రికా అధిపతే' అని తెలిపారు. అవినీతి డబ్బుతో జగన్‌లా తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేమూరి రాధాకృష్ణ పత్రిక పెట్టుకోలేదన్నారు. రాధాకృష్ణ జర్నలిస్టుగా పనిచేసి అంచెలంచెలు గా ఎదిగి పత్రిక పెట్టుకున్నారని తెలిపారు. ఏపీలో జరుగుతున్న వాస్తవాలను రాధాకృష్ణ ప్రజల ముందుంచారని వెల్లడించారు. ప్రజలను చైతన్య పరచడానికి రాధాకృష్ణ మాట్లాడారని అన్నారు. రాధాకృష్ణ వ్యాఖ్యలపై సమాధానం చెప్పలేకపోతే కోర్టులను ఆశ్ర యించాలన్నారు.

సాక్షి టీవీలో అమరావతి మహిళలను వ్యభిచారు లతో పోల్చలేదా అని ప్రశ్నించారు. నారా భువనేశ్వరి గురించి అసెంబ్లీలో విమర్శిస్తే దుర్యోధనుడిలా చూస్తూ కూర్చు న్నావంటూ జగన్‌పై మండిపడ్డారు. టీడీపీతో పాటు అమరావతి మహిళలను మాటలతో వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు.

సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. తన తండ్రి మరణానికి కారణం అని చెప్పి ఆనాడు రిలయన్స్ ఏజెన్సీలపై జగన్ దాడులు చేయించారని.. మళ్లీ అదే రిలయన్స్ వ్యక్తికి రాజ్యసభ స్థానం కేటాయించారన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణే మాట్లాడారని పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణే లక్ష్యం

- ఆలయాల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- వెల్లడించిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో సీజీఎఫ్ నిధుల విడుదల, పెండింగ్ పనుల పూర్తిపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ఇవీ ముఖ్యాంశాలు:**

– రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన పురాతన, చారిత్రక ఆలయాలను గుర్తించి వాటికి అత్యవసరంగా పునర్నిర్మాణ పనులు చేపట్టడం.

– ఆలయాల గోపురాలు, ప్రాకారాలు, మండపాల మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. గతంలో విడుదలైన నిధులకు కొనసాగింపుగా నియోజకవర్గాల వారీగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి తక్షణమే నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు.

– ఆలయ పనుల్లో ఆధునికత కంటే సంప్రదాయ శిల్పకళ ఉట్టిపడేలా చూడాలి. స్థపతుల పర్యవేక్షణలో పనులను వేగవంతం చేయాలి.

– ఆదాయం లేని చిన్న ఆలయాల్లో కూడా నిత్య పూజలు జరిగేలా 'ధూప దీప నైవేద్య' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. అర్చకుల సేవలకు తగిన గౌరవం కల్పించాలి.

గోదావరి పుష్కరాలకు ముందస్తు ప్రణాళిక

రాబోయే గోదావరి పుష్కరాలకు దేవదాయ శాఖ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. పుష్కర ఘాట్ల అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం తాగునీరు, శానిటేషన్, భద్రత ఏర్పాట్లపై ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పుష్కరాల సమయంలో ఆలయాల మధ్య సమన్వయం పాటిస్తూ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు.

నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని మంత్రి ఆనం అధికారులకు సూచించారు. సమావేశంలో దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, కమిషనర్ రామచంద్రమోహన్, చీఫ్ ఇంజనీర్ శేఖర్, స్థపతి పరమేశ్వరప్ప, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి

- రాష్ట్ర పండుగగా అధికారిక నిర్వహణ
- విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి



అమరావతి (చైతన్యరథం): బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతబ్ది జయంతిని శనివారం ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యు ఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. పూలే జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికం గా నిర్వహిస్తామని, విజయవాడలో రాష్ట్రస్థాయి జయంత్యు త్సవం జరుపుతామని వెల్లడించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కోసం ఆయన తన జీవితాన్ని దారపోశారన్నారు. సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయిలో పూలే జయంతి ఘనంగా నిర్వహిస్తామన్నారు. అంతకు ముందు ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన శిల్ప కళాకారులు తీర్చిదిద్దిన జ్యోతిరావు పూలే విగ్రహ నమూనాను మంత్రి సవిత పరిశీలించి అభినందించారు. సమావేశంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు నందం అబద్ధయ్య, మల్లె ఈశ్వరరావు, ఎర్రిబోతు రమణరావు, వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండపల్లిని కలిసిన సీఐఐ సభ్యులు



అమరావతి (చైతన్యరథం): సీఐఐ ఏపీ చాప్టర్ సభ్యులు గురువారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ సీఐఐ చైర్మన్, అపెక్స్ సొల్యూషన్ ఐటీ కంపెనీ అధినేత సరణం నరేంద్రకుమార్, సీఐఐ వైస్ చైర్మన్ డాక్టర్ జి.సాంబశివరావుతో పాటు సీఐఐ ఏపీ చాప్టర్ హెడ్ రాజేష్ మంత్రిని కలిసి పలు అంశాలపై చర్చించారు. మూడేళ్లలో 10వేల మంది ఎస్‌హెచ్‌జీలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఎంవోయూ కుదుర్చు కున్నామని వారు తెలిపారు. పారిశ్రామిక ఉద్యోగాల కల్పనకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కున్నామని వివరించారు. ఇప్పటికే నాలుగు నైపుణ్యాభి వృద్ధి కేంద్రాల ద్వారా మూడువేల మందికి శిక్షణ ఇస్తుండగా.. మరో నాలుగు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని సీఐఐ సభ్యులు చెప్పారు.

# పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- ముంబయిలో జరిగిన హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా వేదికగా ఇన్వెస్టర్లకు భరోసా



ముంబయి/అమరావతి (చైతన్యరథం): ఏపీ పర్యాటకంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన రెండు రోజుల ముంబయి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. రెండో రోజైన గురువారం గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా సదస్సులో ఆయన నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం పాల్గొని పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా కీలక చర్చలు జరిపింది.

దక్షిణాసియాలోనే అతిపెద్ద హాస్పిటాలిటీ ప్లాట్‌ఫామ్ అయిన హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా వేదికగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన అవకాశాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనువైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పారిశ్రామిక దిగ్గజాలైన అమర్ చిత్ర కథ, శ్రేమ్ గ్రూప్, అకార్, హయత్ హోటల్స్, బ్రిగేడ్ గ్రూప్, లెమన్ ట్రీ హోటల్స్, ది ఒబెరాయ్ గ్రూప్, ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగం పురోగతిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తీర ప్రాంత పర్యాటకం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లను బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

ఈ పర్యటనలో కీలక ఘట్టంగా ఆలివ్ గ్రూప్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ.500 కోట్ల పెట్టుబడితో రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రెండు వేలకు పైగా గదులు పర్యాటకులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇది రాష్ట్రంలోని మిడ్-స్కేల్, ఎక్స్‌పీరియన్షియల్ హాస్పిటాలిటీ రంగానికి కొత్త ఊపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దక్షిణాసియాలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ హాస్పిటాలిటీ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ విధానాలను, మౌలిక సదుపాయాల కల్పనను, ఎక్స్‌పీరియన్షియల్ టూరిజం, MICE (సమావేశాలు, ప్రోత్సాహకాలు, సదస్సులు, ప్రదర్శనలు), ఎకోసిస్టమ్, అడ్వెంచర్ టూరిజం, ఆధ్యాత్మిక, తీర ప్రాంత పర్యాటకం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంలో భాగంగా నిర్ణీత గడువులోగా అన్ని అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. HICSA 2026లో ఏపీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రియేటివ్ ఎకానమీ హబ్‌గా మార్చడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత వచ్చిందన్న విషయాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్ అంతా పర్యాటక రంగమే అని బలంగా విశ్వసించిన సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో టూరిజాన్ని రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలక 'గ్రోత్ ఇంజిన్'గా మారుస్తుందని స్పష్టం చేశారు.

ఏపీలో అపారమైన సృజనాత్మక శక్తి ఉందని, సినిమా పరిశ్రమ విస్తరణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఘనమైన సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉందని గుర్తు చేస్తూ.. థియేటర్ ఆర్ట్స్, పద్యనాటకాలు, జానపద కళలు వంటి సాంస్కృతిక వారసత్వంతో పాటు రాష్ట్రంలోని సుందరమైన సముద్ర తీరాలు, కోటలు పర్యాటకులను కట్టిపడేస్తాయన్నారు. తిరుమల శ్రీవారి ఆలయం నుంచి భారతీయ గ్రాండ్ కేనియన్‌గా గుర్తింపు పొందిన గండికోట వరకు రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం ఒక ప్రత్యేకత కలిగి ఉందని, వీటిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామన్నారు. సదస్సులో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ క్రియేటివ్ ఎకానమీ విభాగపు లీడ్ సత్యప్రభ, సీనియర్ కన్సల్టెంట్ సాహితీ దివి పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో రీ సర్వే తప్పిదాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- మామిడి తోటపై కన్నేసిన కబ్జాదారులు.. భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలు
- గుంటూరులో దౌర్జన్యం.. ఇల్లు కట్టుకోనివ్వకుండా ఒంటరి మహిళకు వేధింపులు
- అర్జీలు స్వీకరించిన న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఏపీ మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఏపీ మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

కర్నూలు జిల్లా హొళగుంద మండలం మద్దిలింగదహళ్లి గ్రామానికి చెందిన వీరనాగప్ప అర్జీ... మా గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.49(ఎ)1లో 3.50 ఎకరాల భూమి ఉంది. గత ప్రభుత్వంలో జరిగిన రీ-సర్వే సమయంలో అధికారులు చేసిన పొరపాటు వల్ల రికార్డుల్లో కేవలం 3.31 ఎకరాలు మాత్రమే నమోదైంది. దాదాపు 19 సెంట్ల భూమిని రికార్డుల నుంచి తొలగించారు. ఈ తప్పును సరిదిద్ది పాత విస్తీర్ణం ప్రకారం 19 సెంట్లను తిరిగి కలపాలని కోరుతూ జిల్లా గ్రీవెన్స్, ఆర్డీవో, తహసీల్దార్, గ్రామ సచివాలయ సర్వేయర్‌లకు అనేకసార్లు విన్నవించుకున్నాను. అయినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. మరోవైపు పొలం సరిహద్దుల్లో ఉన్న వ్యక్తుల నుంచి నాకు వేధింపులు ఎదురవుతున్నాయి. దీనిపై రక్షణ కోరుతూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదు. వారిపై చర్యలు తీసుకుని నా సమస్యను పరిష్కరించండి.

విజయనగరం జిల్లా రాజాం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు వినతి... మా గ్రామంలో సర్వే నెం.95/1లో 57 సెంట్ల మామిడి తోట ఉండేది. ఇందులో 11 సెంట్లు భూమిని 1984లోనే వేరే వ్యక్తికి విక్రయించాము. మిగిలిన 46 సెంట్ల భూమి మా హక్కు భుక్తంలో ఉంటూ వస్తోంది. ఈ భూమిని ఆక్రమించే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు చుట్టూ ప్రహరీ నిర్మించారు. గోడ కడుతున్న సమయంలో మేము వెళ్లి అడ్డుకున్నా, వారించమని కోరినా వినకుండా దౌర్జన్యంగా నిర్మాణం పూర్తి చేశారు. మాకున్న కొద్దిపాటి జీవనాధారమైన ఈ భూమిని మాకు దక్కకుండా చేస్తున్నారు.

గుంటూరుకు చెందిన షేక్ హలీమాబీ విజ్ఞప్తి... 4-5-1996న షేక్ అమనాబీ వద్ద 133.5 గజాల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశాను. 2004లో నా భర్త చనిపోయినప్పటి నుంచి ఐదుగురు కుమారులతో కలిసి అక్కడే నివసిస్తున్నాను. గతంలో నా భర్త వేసిన రేకుల ఇల్లు పాడైపోవడంతో ఇప్పుడు కొత్తగా ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తుండగా షేక్ నసీర్ అహ్మద్ అనే వ్యక్తి అడ్డుపడుతున్నాడు. ఈ స్థలం తనదని రోడ్డులో భాగం కూడా తనకే చెందుతుందని చెబుతూ నా పిల్లలపై దౌర్జన్యానికి దిగుతున్నాడు. ఏ అధికారికి చెప్పుకున్నా నన్నేమీ చేయలేరంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పైగా అతడే మాపై దాడి చేస్తూ కాలనీ పెద్దల ముందు మేము వారిపై దాడి చేసినట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడు. నా వద్ద ఈ స్థలానికి సంబంధించి వక్ఫ్ బోర్డ్ ఇచ్చిన ప్లాట్ అలాట్‌మెంట్ కాపీ, కొనుగోలు అగ్రిమెంట్, మున్సిపల్ పన్ను రసీదులు, కరెంటు మీటర్ బిల్లులు, పొజిషన్ సర్టిఫికెట్ ఉన్నాయి. ఇల్లు కట్టుకోవడానికి 2011లో గృహ నిర్మాణ శాఖ ఇచ్చిన అనుమతి పత్రాలు కూడా ఉన్నాయి. అయితే ఒంటరి మహిళను కావడంతో మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారు.

గుంటూరు జిల్లా మేడికొండూరుకు చెందిన నల్లూరి సామ్రాజ్యం అర్జీ... మేము సాయిరాం మహిళా గ్రూపు సభ్యులుగా డ్వాక్రా స్త్రీ నిధి రుణం తీసుకున్నాము. తీసుకున్న అప్పును వడ్డీతో సహా పూర్తిగా జమ చేశాము. అధికారులు అదనపు వడ్డీ చెల్లించాలని వేధించారు. దీనిపై వివరణ కోరగా సంబంధిత అధికారులు సీసీ, ఏజీఎం, మేనేజర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ తప్పుడు సమాచారంతో కూడిన స్టేట్‌మెంట్లు ఇచ్చారు. ఈ అవకతవకలపై గత నాలుగు నెలలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనేకమార్లు అర్జీలు సమర్పించినా క్షేత్రస్థాయిలో ఎటువంటి విచారణ జరగలేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగట్లేదు సరికదా మమ్మల్ని మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్

- రైతులకు పీఎం కుసుమ్ ద్వారా యూనిట్లు
- 2014-19 ఇళ్ల నిర్మాణ బిల్లులు ఆపేశారు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- వేలమూరిపాడులో రూఫ్‌టాప్ ప్యానెల్స్ ప్రారంభం



అద్దంకి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా రూ.1200 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తుందని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం వేలమూరిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 120 భవనాలపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్‌ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం సోలా ర్ పనులు జరుగుతున్న ఎస్సీ కాలనీ ఇళ్లను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క అద్దంకి నియోజక వర్గంలోని సుమారు 6 వేల ఎస్సీ కుటుంబాలకు ఒక్కో ఇంటికి రూ.1.25 లక్షల విలువైన సోలార్ యూనిట్లను పూర్తి ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసే దీనికి రూ.80 కోట్ల వరకు ఖర్చవుతుందని తెలిపారు. వేలమూరిపాడు కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. వేలమూరిపాడులోనే 4 సబ్ స్టేషన్లతో పాటు 450 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. దగ్గర దగ్గరగా నాణ్యమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో రాబోయే 20, 30 సంవత్సరాలు ఇబ్బంది ఉండదన్నారు. తుఫాను, గాలులు వచ్చినా లో ఓల్టేజ్, అంతరా యాలు లేని విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. 3 కేవీ సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే బీసీ కుటుంబాలకు రూ.98 వేలు, ఓసీ కుటుంబాలకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుందని మంత్రి వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల బీసీ, ఓసీ కుటుంబాలకు సబ్సిడీ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పీఎం కుసుమ్ ద్వారా రైతులకు కూడా త్వరలోనే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తా మన్నారు. ఈ పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని, భూ సేకరణ చేస్తున్నామన్నారు. పీఎం కుసుమ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి 25 నెలల్లో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచలే దని గుర్తు చేశారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయ డంలోనూ జగన్ రెడ్డి ప్రభుత్వం పక్షపాతంతో కక్షకట్టిందని ఆరోపించారు. 2014-19 మధ్య పేదలు నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు నిలిపివేసి వేధింపులకు గురి చేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులతో పాటు కూటమి నేతలు, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరం

- ప్రతి కార్మికుడూ దేశానికి విలువైన ఆస్తే
- ఉద్యోగుల భద్రతకు అధిక ప్రాధాన్యం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

శ్రీకాకుళం (చైతన్యరథం): దేశాభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. నాగార్జున అగ్రికెం కెమికల్ లిమిటెడ్ (ఎన్ఎ సీఎల్)లో గురువారం జరిగిన 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధత చూపుతున్న ఈ సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. జాతీయ భద్రతా దినోత్సవం ఒక సాధారణ వేడుక మాత్రమే కాదని, మనందరికీ భద్రతపై అవగాహన పెంచే ఒక జాతీయ ఉద్యమన్నారు. ప్రతి కార్మికుడూ దేశానికి విలువైన ఆస్తేనని, వారి భద్రతను కాపాడటం నైతిక బాధ్యత అన్నారు. ఉద్యోగులను భద్రతలో భాగస్వామ్యం చేయాలని, వారికి అవగాహన కల్పించాలని, నియమాలు కచ్చితంగా ఉండాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వంటి విధానాలను అమలు చేయడం అభినందనీయ మన్నారు.



ఉద్యోగులకు శిక్షణ, అత్యవసర సిద్ధపాటు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రశంసనీయమన్నారు. ఇలాంటి సమగ్ర భద్రతా విధానాలు ప్రమాదాలను తగ్గించడమే కాకుండా సంస్థ పనితీరును మెరుగుపరుస్తాయని కొనియాడారు. నాగార్జున సంస్థకు సీఐఐ నుంచి భద్రతా నాయకత్వం బహుమతి, ఐసీసీ నుంచి పర్యావరణ పరిరక్షణ బహుమతి లభించడం గర్వకారణమన్నారు. ఇతర పరిశ్రమలు కూడా ఇలాంటి ఉత్తమ పద్ధతులను అనుసరించాలన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, కార్మికులు కలిసి పనిచేసి జీరో హార్మ్ లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. భద్రత కేవలం పరిశ్రమలకే పరిమితం కాదు జీవితంలో కూడా పాటించాలని కోరారు. అన్ని సంస్థలూ భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని, శిక్షణలో పెట్టుబడులు పెట్టాలని, భద్రతను ఒక విలువగా మార్చాలని కోరారు. అందరం కలిసి ఒక సురక్షితమైన, శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. రానున్న మూడు సంవత్సరాల్లో మూడు లక్షల ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామన్నారు.

**భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఎమ్మెల్యే ఈశ్వరరావు**

ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ... 'కంపెనీలో ఉద్యోగం చేసేవారు ఇంటికి క్షేమంగా తిరిగి వెళ్లాలని కోరుకుంటారు. వారిని బాగా చూసుకోవాలి. ప్రమాదాలు జరక్క ముందే కాపాడుకోవాలి. నిబంధనల ప్రకారం భద్రత ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలి. భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి' అని పిలుపునిచ్చారు. ఇక్కడి ప్రజలు అన్ని రకాలుగా కాలుష్యాన్ని భరిస్తున్నారని, సీఎస్ఆర్ నిబంధనల ప్రకారం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఈ పని చేస్తున్న పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. భద్రతతో పాటు జాబ్ సెక్యూరిటీ కల్పించాలన్నారు.

తొలుత కంపెనీ యాజమాన్యంతో సమావేశమైన మంత్రి సుభాష్ సమక్షంలోనే ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి కల్పించట్లేదని ఎమ్మెల్యే ఈశ్వరరావు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక యువతకు ఇక్కడే అప్రెంటిసన్‌షిప్ ఇచ్చి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. తాగునీటితో పాటు ఇతర సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల అధికారి కె.సాయిప్రత్యూష, ప్లాంట్ యూనిట్ హెడ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- రూ.4.49 కోట్లతో పెనుమదంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

పోడూరు (చైతన్యరథం): గత వైసీపీ పాలన ధ్వంసం, విధ్వంసంతో జరిగితే... నేడు కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సాగుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఇరిగేషన్ నిధులు రూ.4.49 కోట్లతో 17 పనులకు గురువారం ఆయన కూటమి నాయ కులతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రికి ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానా యుడు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ పాలన నిరంకుశత్వం, రాక్షస, అరాచక, వేధింపులు, కక్షలు, కేసులతో సాగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా నవ్వే, మాట్లా డుకునే పరిస్థితి లేదన్నారు. నేడు మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలయికతో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు. 2029లో అధికారంలోకి రావాలని చూస్తున్న వైసీపీ అభివృద్ధి, సంక్షేమాన్ని మరిం త ఎక్కువ చేస్తామని చెప్పట్లేదన్నారు. గొడ్డలి పట్టుకొని రఫా రఫా అంటూ పొట్టేలు తలలు నరికినట్టు అందరి తలలూ నరుకుతామని బహిరంగంగా చెప్తున్నారని, అటువంటి రాక్షస వైసీపీ గురించి ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఓటు అభివృద్ధి వైపు ఉండాలి గానీ, విధ్వంసం వైపు కాదన్నారు.

**మేలుచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పనిచేసే, మేలుచేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు



కోరారు. రబీ సీజన్లో రాష్ట్రంలో 1,917 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతుల కోసం 5.40 కోట్ల గోనె సంచులను సిద్ధం చేశామన్నారు. 2025-26 ఖరీఫ్‌లో సైతం 48.70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 7.83 లక్ష మంది రైతులకు రూ.11.757 కోట్ల నగదును ప్రభుత్వం చెల్లించిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను ముప్పుతిప్పలు పెట్టారని, పండించిన ధాన్యం అమ్ముకోవడానికి రోయింబవళ్లూ పడిగాపులు పడాల్సి వచ్చేదన్నారు. నేడు అటువంటి పరిస్థితులు లేవని, స్వేచ్ఛగా ఇష్టం వచ్చిన మిల్లులో అమ్ముకోవచ్చన్నారు. పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కడుతుంటే జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. అతడి పేటీఎం బ్యాచ్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి, అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 'ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే, సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారు' అని మంత్రి రామానాయుడు చెప్పారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ముందడుగు

- రైతుల భూములకు రక్షణ కల్పిస్తున్నాం
- తప్పులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



బాపట్ల(చైతన్యరథం): మీ భూములకు రక్షణ కల్పిస్తూ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మీ భూమి-మీ హక్కు గ్రామసభ, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు పాల్గొని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సభలో అనగాని మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిగా అమరావతిని కేంద్రం ఆమోదించిన తదుపరి తొలి సభ బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలంలో జరగడం సంతోషదాయకమని అన్నారు. రెవెన్యూ సమస్యలన్ని పరిష్కరించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుం దన్నారు. మీ భూములకు రక్షణ కల్పించడం, శాశ్వతంగా మీ భూమికి యాజమాన్య హక్కు కల్పిస్తూ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఎక్కడ తప్పులు జరగకుండా పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రజలందరికీ బంగారు భవిష్యత్తు కల్పించడం కోసమే రాజధాని అమరావతిని సాధించినట్లు అభివ ర్ణించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు వచ్చి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీసీఎల్ఏ కార్యదర్శి జయలక్ష్మి, ఐఏఎస్ అధికారి ప్రత్యూమ్న, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, డీఆర్వో జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- పోషకాహారంతోనే చిన్నారుల ఉజ్వల భవిష్యత్
- అంగన్‌వాడీల రూపురేఖలు సమూల మార్పు
- 55,766 కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- విజయవాడలో పోషణ పక్వాడ ప్రారంభం

విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక ఫార్మర్స్ ట్రెనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్య క్రమానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నుండి రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు సరైన పోషకాహారం, ఆరోగ్యం, విద్యా విషయాలపై అవగాహన కల్పిం చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోషణ పక్వాడ ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పోషకాహారంపై చైతన్యం కల్పించేందుకు అధికారులు కృషి




చేయాలని సూచించారు. రాష్ట్రంలోని 55,766 అంగన్‌వాడీ కేంద్రాలలో టీవీలు, ఆట వస్తువులు, మరుగుదొడ్లు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల ను ప్రభుత్వం ఇప్పటికే కల్పించిందని వెల్లడించారు. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతూ పీఎం జనమన్ పథకం కింద రూ.185 కోట్ల వ్యయంతో గిరిజన గ్రామాల్లో 130 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యకార్యదర్శి ఏ.సూర్యకుమారి, యూనిసెఫ్ ప్రతినిధి నరసింహమూర్తి, జాయింట్ డైరెక్టర్ ఏ.ప్రవీణ, జేపీసీ పోషణ అభియాన్ సునంద, ఆర్డీవో టీవీ సతీష్, ఐసీడీఎస్ పీడీ రుక్సానా, టాటా ట్రస్టు జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, జిల్లా ల సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణు లు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వేసవిలో తాగునీటి సమస్య రానివ్వొద్దు

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

**- కొండపి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష**



కొండపి(చైతన్యరథం): వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలి. చెడిపోయిన బోరు మోటార్లను వెంటనే బాగు చేయాలి, అవసరమైతే కొత్త వాటిని ఏర్పాటు చేయాలి. పైపులైను లీకులపై దృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేయాలి. నియోజకవర్గానికి మంజూరైన ఎస్‌డీఏస్ కింద రూ.6.15 కోట్ల వినియోగంపైనా మంత్రి సమావేశంలో చర్చించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేలా తాగునీటి ఎద్దడి రాకుండా ముందుగానే తగిన ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

# ల్యాండ్ పూలింగ్‌లో స్వచ్ఛందంగా భూములు



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా పలు ప్రాజెక్ట్‌ల కోసం ల్యాండ్ పూలింగ్ చేపట్టారు. పురపాలక మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ సభల్లో పాల్గొన్నారు. కర్లపూడి, ఎంద్రాయిలో గ్రామసభలు గురువారం జరిగాయి. రైతుల అనుమానాలు నివృత్తి చేసేందుకు గ్రామ సభలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో మొత్తం 85 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా రాజధాని కోసం ఇచ్చిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చారు. అందుకు సంబంధించిన అంగీకార పత్రాలు అందజేశారు.

# డిజిటలైజేషనతో భూవివాదాలకు అడ్డుకట్ట

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**- రైతులకు పాసు పుస్తకాల పంపిణీ**



రాయదుర్గం (చైతన్యరథం): భూరికార్డులన్నీ డిజిటలైజ్ చేయడం వల్ల సరిహద్దు తగాదాలు, ఇతర భూ వివాదాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని డీ కొండాపురం గ్రామంలో గురువారం తహసీల్దార్ హరికుమార్ ఆధ్వర్యంలో రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకం రైతుకు తన భూమిపై సంపూర్ణ హక్కు కల్పిస్తుందని వెల్లడించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలు రక్తసంబంధీకుల మధ్య విభేదాలకు కీలకంగా మారాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రైతులకు రాకూడదన్న దృఢసంకల్పంతో సీఎం చంద్రబాబు భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ లోగా అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తిం చేయించి రైతులకు రాజముద్రలతో కూడిన తప్పులు లేని పాసుపుస్తకాలు ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. పాస్‌పుస్తకాల్లో ఇకమీదట ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఉండరాద న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, టీడీపీ మండ కన్వీనర్ కురుబ హనుమంతు, టీడీపీ నాయకులు రామ్మూరి, వీరేష్‌స్వామి, సోమ శేఖర్,లచ్చన్నచౌదరి హనుమంతు,ఉమేష్,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మావిగన్ పేరెత్తితే జనం నవ్వుతున్నారు

- **తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారమే చర్యలు**
- **హోంమంత్రి వంగలపూడి అనిత**
- **ఏలూరులో మహిళా స్టేషన్ భవనం ప్రారంభం**



ఏలూరు (చైతన్యరథం): జగన్‌రెడ్డిపై హోంమంత్రి అనిత విరు చుకుపడ్డారు. 'మావిగన్' పేరు ఎత్తితే జనం నవ్వుకుంటున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గత వైపీపీ హయాంలో కనీసం ఒక ఫైర్ ఇంజన్ కూడా కొనుగోలు చేయ లేదని విమర్శించారు. తప్పు చేసిన వారి విషయంలో చట్ట ప్రకా రమే చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన లేని వాళ్ళు గతంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కోర్టుల నుంచి మొట్టికాయలు వేయించుకున్నారని తెలిపారు. విజ్ఞత కలిగిన నాయకులు మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో అలాంటి తప్పులు చేయ దలుచుకోలేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏదైనా చట్ట ప్రకారం చేయడమే తప్ప ఎక్కడా ఉదాసీనతగా వ్యవహరించదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు. ముందుగా ఏలూరు చేరుకున్న హోంమంత్రికి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, రెడ్డి అప్పల నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.2.72 కోట్లతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని అనిత ప్రారంభించారు. ఆపై పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ సంక్షేమం





- **కూటమి విజయాలను వివరించాలి**
- **బందరు ప్రజలకు నిత్యం అండగా ఉంటా**
- **ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**
- **గ్రామ సందర్శన, వార్డు పరిశీలనకు శ్రీకారం**

మచిలీపట్నం(చైతన్యరథం): బందరు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా.. వారి సమస్యలు తక్షణమే పరిష్కరిం చడమే లక్ష్యంగా గ్రామ సందర్శన, వార్డు పరిశీలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని 8వ డివిజన్ పరిధిలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు, వార్డు పరిధిలోని పార్టీ నాయకులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై తక్షణమే అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిం చాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఇదే సమయంలో యంగ్ ప్రొఫెషనల్స్, స్వర్ణ వార్డు సారథులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారు. మచిలీపట్నంలో బ్రిటీష్ కాలంలో ఏడు రిజర్వాయర్లు వస్తే మనం వచ్చాక 8 రిజర్వాయర్లు కట్టించాం. మరో నాలుగు కట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ 24 గంటల పాటు తాగునీరు అందించేలా సన్నాహాలు చేస్తున్నాం. 2014-19 మధ్య కాలంలో 6400 ఇళ్లు కేటాయిస్తే.. అందులో మూడు వేలకు పైగా ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందించాం. తర్వాత ఐదేళ్లు లబ్దిదారులకు కేటాయించకుండా దగా చేశారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే అందరికీ ఇళ్లు అందించామని వివరించారు.

# 'థాంక్యూ సీఎం' సార్




- **బకాయిల విడుదలపై ఉద్యోగులు, ఉపాధ్యాయుల హర్షాతిరేకాలు**
- **మండపేటలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

మండపేట (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో పెండింగులో ఉన్న బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేయడంపై ఉద్యోగులు వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా మండపేట పట్టణంలోని కరాచీ సెంటర్ వద్ద గల నందమూరి తారక రామారావు కూడలిలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్ యూఎస్), వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. 'థాంక్యూ సీఎం' సార్ అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు బకాయిపడ్డ రూ.33వేల కోట్లలో కూటమి ప్రభుత్వం మూడు విడతలుగా రూ.21 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. 2026 మార్చి వరకు రిటైర్ అయిన వారికి ఎర్న్ లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ అమౌంట్స్ జమ అవుతున్నాయన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు వారి అకౌంట్స్‌లో ఇప్పుడు కూడా నగదు జమవుతోందన్నారు. మిగిలిన వారికి రెండు, మూడు రోజుల్లో జమవుతాయన్నారు. మిగిలిన బకాయిలు కూడా పూర్తయ్యాక ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఐఆర్ కూడా ప్రకటిస్తామని సీఎం ప్రకటించారన్నారు.

సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ ఎంఈవో వి.లజపతిరాయ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ నెలనెలా మ్యాచింగ్ గ్రాంట్ చెల్లిస్తుండడంతో సీపీఎస్ ఉద్యోగులు ఆనందంగా ఉన్నారన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చోడే కృష్ణమూర్తి, పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌కి వెయ్యి కోట్లు రిలీజ్ చేశారని తెలిపారు. ఇప్పుడు తాజాగా ఉద్యోగ విరమణ చేసిన వారికి కూడా ఉద్యోగ విరమణ ఆర్థిక ప్రయోజనాలు చెల్లించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వాడ్రేవు శ్రీనివాస్, అవసరాల మణికంఠ, డి.త్రిమూర్తులు, ఎన్.భాస్కరరావు, యార్లగడ్డ రాధాకృష్ణ, పి.భాస్కరరావు, చినబాబు, వల్లూరి దొరకయ్య, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇటీవలే రిటైరైన వారు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు రహదారి పనులు వేగవంతం

**●ద్విచక్ర వాహనాలపై రహదారుల ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను విశాఖ ఎంపీ భరత్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం అడవివరం కూడలి నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. అక్కడ నుంచి ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసి రాకపోకలకు అనువుగా ఉందా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ రహదారి నుంచి జాతీయరహదారికి చేరుకునే మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభించే నాటికి అనుసంధాన ప్రాధాన్యత రహదారులు నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ 7 ప్రధాన రహదారులను జూన్ మొదటి వారం నాటికి పూర్తి చేస్తామని, తిమ్మాపురం మారికవలస రహదారి ఇప్పటికే పూర్తి చేయటం జరిగిందన్నారు. అడవివరం నుంచి శొంఠ్యాం రహదారి 42 శాతం పనులు పూర్తి అయ్యాయని, అటవీ శాఖ భూములు ఉండటంతో పనులు కాస్త ఆలస్యమవుతున్నాయని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో సాధ్యమైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. మిగిలిన రహదారుల పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నేరేళ్లవలస-కొత్తవలస రహదారి పనులు ఇప్పటికీ 62 శాతం పూర్తి చేసుకున్నామని, బోయపాలెం - కాపులుప్పాడ రహదారి పనులు 66 శాతం, వేపగుంట, పినగాడి రహదారిలో వీఎంఆర్డీఏకి చెందిన రహదారి పనులు ఇప్పటికీ 35 శాతం పూర్తి అయ్యాయన్నారు. ఈ రహదారుల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. విమానాశ్రయానికి వెళ్ళే ప్రయాణికులు రాకపోకలు అనువుగా ఉండేలా ఎట్టి పరిస్థితుల్లో విమానాశ్రయ ప్రారంభం నాటికి రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ... ప్రజలందరి సహకారంతో పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని, రహదారి నిర్మాణంలో ప్రభావితమైన కట్టడాలకు పరిహారం కూడా చెల్లించడం జరిగిందని అన్నారు. గంభీరం వద్ద మేజర్ బ్రిడ్జి నిర్మాణానికి కొంత సమయం పడుతుందని, మిగిలిన రహదారి పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వహక ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఉపకార్యనిర్వహక ఇంజనీర్లు రవిశంకర్, విశ్వనాథ్, రెడ్డి గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని నియోజకవర్గంగా మచిలీపట్నాన్ని మార్చుతాం

**●మచిలీపట్నం నియోజకవర్గం వాడపాలెం గ్రామ పంచాయతీలో పర్యటించిన మంత్రి కొల్లు**



మచిలీపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కృషికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించినపుడే క్షేత్రస్థాయిలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మచిలీపట్నం నియోజకవర్గం వాడపాలెం గ్రామ పంచాయతీలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. రోడ్లపై డ్రైనేజీ పారడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. శానిటేషన్ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. అదే సమయంలో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించేలా చూడాలన్నారు. అనంతరం అంగన్వాడీని పరిశీలించారు. ప్రభుత్వ స్కూల్లో మద్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు.

**పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కూటమి విజయం సాధించాలి**

వాడపాలెం గ్రామంలో రూ.74 లక్షలతో రోడ్లు నిర్మించాం. నియోజకవర్గంలో రూ.30 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. కొత్తగా ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. కొత్తగా పింఛన్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రజల అవసరాలు తీర్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజల మద్దతు ఇదేవిధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీలు మున్సిపాలిటీలు అన్నింటా కూటమి విజయం సాధించాలి.

**పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కూటమి విజయం సాధించాలి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి సత్ఫలితాలు ఇస్తున్నాయి 2024 ఎన్నికల్లో 94 శాతం సీట్లతో విజయం సాధించాం. ఇది ప్రజా విజయం. ఇంతగా నమ్మిన ప్రజలకు మరింత మేలు చేయాలనే తపనతోనే రాష్ట్ర ప్రభుత్వం నిత్యం పనిచేస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలను సాకారం చేసి చూపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4000 పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నాం.

మరోవైపు అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి.. పరిశ్రమలను ఏపీకి రప్పిస్తున్నాం. గత ఐదేళ్లు ఏపీలో పెట్టుబడి పెట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉంటే నేడు పారిశ్రామిక వేత్తలు నమ్మకంగా ఏపీకి వస్తున్నారు. రాష్ట్రంలో సుస్థిరమైన పాలన ఉన్నపుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్రంలో మరో పాతికేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలనే లక్ష్యంతో 27 పాలసీలు తీసుకొచ్చాం. గత ప్రభుత్వ హయాంలో ఏపీకి వచ్చిన పెట్టుబడులు వెళ్లిపోగా, నేడు నమ్మకంతో ముందుకొస్తున్నారు. అందుకు నిదర్శనమే గూగుల్, అర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలు. ఈ మధ్యనే అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టాం. త్వరలోనే గూగుల్ సంస్థకు కూడా శ్రీకారం చుట్టబోతున్నాం.

**అమరావతికి జగన్ మద్దతు ఇవ్వకపోగా పార్లమెంట్ నుంచి పారిపోయాడు**

ప్రస్తుతం రాష్ట్రానికి వచ్చే ఆదాయం మొత్తం అప్పులు, వడ్డీలకే సరిపోతోంది. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఆదాయం పెంచుకోవాలి. అందుకే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. పెట్టుబడులు రప్పిస్తున్నాం. గతంలో మూడు రాజధానులు అన్నారు. తర్వాత అమరావతే రాజధాని అన్నాడు. ఇప్పుడు మావిగన్ అంటున్నాడు. ఇలాంటి దుర్మార్గుల కారణంగా రాష్ట్రం దెబ్బతినకూడదనే లక్ష్యంతో అమరావతే రాజధాని అని ప్రకటించి తీర్మానం చేశాం. పార్లమెంటులో తీర్మానం చేస్తే దేశంలోని అన్ని పార్టీలు మద్దతిచ్చాయి. కానీ జగన్ రెడ్డి మాత్రం మద్దతు ఇవ్వకపోగా పార్లమెంటు నుండి పారిపోయారు. గత ఐదేళ్లు అమరావతి రైతులు, మహిళలు చేసిన పోరాటం ఫలితంగానే ఇంత ఠీవీగా నిలబడుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, రూరల్ మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలే లక్ష్యం

**●రైతులు అభివృద్ధికు పటిష్టమైన చర్యలు**

**●పీఏసీఎస్ ద్వారా రుణాలు, విత్తనాలు సమయానికి అందించాలి**

**●డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున**



గంట్యాడ (చైతన్యరథం): రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పేర్కొన్నారు. గురువారం గంట్యాడ మండలంలోని పెంట శ్రీరాంపురం, బోనంగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (PACS) గోదాంలను సందర్శించి అక్కడి కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘాల్లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలు, ధాన్యం కొనుగోలు విధానం, నిల్వ సదుపాయాలపై సమగ్రంగా ఆరా తీశారు. గ్రామీణ స్థాయిలో PACS సంఘాలు రైతులకు స్వల్ప, మధ్యకాలిక రుణాలు, ఎరువులు, విత్తనాలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి బలంగా నిలవాలని సూచించారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించడం, మద్దతు ధరతో పంటల కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు తక్కువ వడ్డీపై రుణాలు అందించడంలో, సమయానికి అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ అందించడంలో సంఘాలు చురుకుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. PACS నిధులతో నిర్మించిన గోదాంలలో కొన్ని నిరుపయోగంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వాటి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన మౌలిక సదుపాయాలపై సభ్యుల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటశ్రీరాంపురం సొసైటీ చైర్మన్ కరక నారాయణమూర్తి, డైరెక్టర్లు గుల్లిపల్లి అవతారం, బర్ల భాస్కరరావు, బోనంగి సొసైటీ చైర్మన్ గోపిశెట్టి శంకరరావు, డైరెక్టర్లు గంద్రేటి సత్యం, గులిశెట్టి దేవుడుబాబు, గంట్యాడ బ్యాంక్ సిబ్బంది సవిత, సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.


# దళిత సోదరుల గృహాలకు ఉచిత సోలార్ పవర్

**● పధానమంత్రి సూర్య ఘర్ యోజన ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలో సరుబుజ్జిలీ మండలంలో మర్రిపాడు, బురిడివలస గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో "ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ఉత్సవ్" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆముదాలవల శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు వివిధ ప్రయోజనాలను వివరించారు. ఈ యోజన ఏప్రిల్ 5 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించబడనుండగా, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలవనుందని, విద్యుత్ బిల్లుల బకాయిలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఈ పథకం ద్వారా ప్రత్యేక రాయితీలు, సులభ వాయిదాల సదుపాయం కల్పించబడుతుందని దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం సాధనలో భాగంగా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ఈ ప్రత్యేక యోజన ప్రవేశపెట్టడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ విద్యుత్ ఆర్థిక భారంను తగ్గించుకోవాలని కోరారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న హోంమంత్రి



పెదపాడు (చైతన్యరథం): మండలంలోని అప్పనవీడు అభయాంజనేయ స్వామి ఆలయాన్ని గురువారం ఉదయం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెదపాడులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# పటిష్టంగా గోదావరి రివర్ ఫ్రంట్ పనులు

**●రియల్ టైమ్ మానిటరింగ్‌తో పుష్కర ఘాట్లు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా టెక్నికల్ ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఫిల్లర్లు నాలుగు మీటర్ల లోతులో వేసి, ఫౌండేషన్‌ను లేయర్ బై లేయర్ సాండ్, గ్రావెల్‌తో బలంగా నిర్మించామని చెప్పారు. పనులు పూర్తిగా నాణ్యతతో జరుగుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. పబ్లిక్ హెల్త్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో విస్తృత స్థాయి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

**ఇరిగేషన్ శాఖ సర్టిఫికేషన్ తీసుకోనున్నాం :**

రివర్ ఫ్రంట్ పనుల బలాన్ని మరింత నిర్ధారించేందుకు ఇరిగేషన్ శాఖ ద్వారా కూడా సర్టిఫికేషన్ తీసుకుంటామని తెలిపారు. గతంలో వచ్చిన భారీ వరదలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**పుష్కర ఘాట్లలో రియల్ టైమ్ మానిటరింగ్ :**

పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్ అమలు చేస్తామన్నారు. ప్రతి ఘాట్‌కు కెపాసిటీ నిర్ణయించి, ఆ పరిమితి దాటితే భక్తులను ఇతర ఘాట్లకు మళ్లించే విధంగా వ్యవస్థను సిద్ధం చేశామని చెప్పారు. శివరాత్రి సందర్భంగా రియల్ టైమ్‌తో తాము చేసిన ట్రయల్‌రన్ విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు.

**భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు :**

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవు వద్ద టైల్ క్వాలిటీపై వచ్చిన అనుమానాలపై స్పందిస్తూ, జారిపడకుండా గ్రూవ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. గత ఘటనలను దృష్టిలో పెట్టుకుని భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

# గన్నవరం నుంచి హజ్ యాత్రకు పక్కా ఏర్పాట్లు

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ షేక్ హసన్ భాషా తెలిపారు. గురువారం గన్నవరంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో ఈనెల 18,19 తేదీల్లో బయలుదేరనున్న హజ్ యాత్రికుల వసతులు, ప్రయాణ ఏర్పాట్లపై హజ్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయానికి విచ్చేసి హజ్ యాత్రికులకు వీడ్కోలు పలకనున్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో

## రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట నరసింహపురం కాలనీ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. కాలనీలో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. ఆయన ఆదేశాలతో తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పరిశీలనలో వెంకట నరసింహపురం కాలనీలోని ఎల్పీ నంబర్-7లో మొత్తం 0.65 సెంట్ల భూమి ప్రభుత్వ గ్రామ కంఠంగా నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఇందులో ఇప్పటికే కొంత భాగంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ నిర్మాణాలకు భూమి వినియోగంలో ఉన్నట్లు అధికారులు గుర్తించి మిగిలిన ఖాళీ భూమిని పరిశీలించిన అనంతరం, అందులో 0.05 సెంట్ల విస్తీర్ణాన్ని రామాలయ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించి అధికారికంగా కేటాయించారు. ఈ స్థలం తూర్పు వైపున 40 అడుగుల పంచాయతీ బజారు, దక్షిణం వైపున 18 అడుగుల రహదారి కలిగి ఉండటంతో ఆలయ నిర్మాణానికి అనువుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో త్వరితగతిన స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం): జగ్గంపేట మండలం రాజపూడి హై స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి దగ్గరుండి పిల్లలకు వడ్డన చేయించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలతో, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాజపూడి హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగిందని అన్నారు. మొట్టమొదటిసారిగా రాజపూడి హైస్కూల్ పరిశీలించడం జరిగిందని దీనికి ముఖ్య కారణం గతంలో స్కూల్లో సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ భోజనం సరిగా ఉండటం లేదని నాకు కంప్లైంట్ చేయడంతో ఇక్కడ వంట చేసే వారిని నా కార్యకర్తలైన తొలగించి కొత్తవారిని పెట్టడం జరిగిందని వారు ఏ విధంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారో అని పరిశీలించడం జరిగిందని ఇక్కడ 540 మంది మధ్యాహ్న భోజనం చేస్తున్నారని ఒంటిపూట బదులు సందర్భంగా 240 మంది భోజనం చేశారని అన్నారు. రాజపూడి హై స్కూల్‌లో విద్యాబోధన బాగుంటుందని ఈ విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ 112 మంది పరీక్షలు రాయిగా 96 మంది ఉత్తీర్ణులు అవ్వగా అందులో 67 మంది ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. ఇంటర్లో జిల్లాలో సెకండ్ ఈ కళాశాల వచ్చిందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి కావలసిన కంచాలు విద్యార్థిని విద్యార్థులు అందరికీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఈరోజు అందించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు ఉప్పలపాటి బుల్లెబ్బు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, నల్ల చిరంజీవి బత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధిలో 'ప్రత్యేక' ముద్ర కనిపించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**● ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలకు ఏ లోటూ ఉండకూడదు**

**●అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించను**



చిలకలూరిపేట (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెల అభివృద్ధిలో అధికారయంత్రాంగం చురుకైన పనితీరు కనపరచాలని, సర్పంచుల పదవీకాలం ముగిసి, గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన మొదలైన నేపథ్యంలో, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మూడు మండలాల ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పంచాయతీ నిధుల్ని మౌలిక వసతుల కల్పనకే వినియోగించండి**


వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పల్లెవాసులకు తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని, గ్రామాలకు సురక్షిత నీరు అందించే చెరువుల్ని నీటితో నింపాలని, వేసవి ముగిసేవరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తడానికి వీల్లేదని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల కంటే వేగంగా స్పందించాలన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, వైద్యసేవల అందజేతలో ఎలాంటి తాత్సారం లేకుండా సకాలంలో స్పందించాలన్నారు. పంచాయతీల్లో నిధుల వివరాలపై అధికారుల్ని ఆరాతీసిన ప్రత్తిపాటి, ఉన్న కొద్దిపాటి నిధుల్ని మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు మాత్రమే వెచ్చించాలని స్పష్టంచేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించబోనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్లో ముఖ్యమైన వాటిని గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పల్లెల అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర కనిపించాలని ప్రత్తిపాటి చెప్పారు.

**సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి**

గ్రామాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, ప్రజా విజ్ఞప్తులు, సూచనల్ని యంత్రాంగం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించేది లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల పనితీరు, లక్ష్యాల సాధనలో అధికారులు, సిబ్బంది పోటీపడి పనిచేయాలన్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరు మెరుగుపడాలని, సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించేదిలేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రభుత్వ వేగానికి తగినట్టు.. సిబ్బంది కూడా వేగం పెంచాలన్నారు. వేగవంతమైన, పారదర్శక పనితీరుతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందంజలో నిలపాల్సిన బాధ్యత ప్రత్యేకాధికారులదే అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# పరదాల పాలనతో ఐదేళ్లు గడిపి ఇప్పుడు అధికారం కోసం ఆర్తనాదం

**●అమరావతిపై అక్కసు, అవినీతి ముసుగు... మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యం : మాజీ మంత్రి దేవినేని ఉమా**




విజయవాడ (చైతన్యరథం): టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐదేళ్ల పరిపాలన చేసి రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించారో చెప్పకుండా మళ్లీ అధికారం కోసం అర్రులు చాస్తున్నారని అన్నారు. ప్రజా వేదిక విధ్వంసంతో ప్రారంభమైన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, మంగళగిరి ఎయిమ్స్‌కు మంచి నీళ్లు ఇవ్వడానికి కూడా చేతులు రాలేదని ఎద్దేవా చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి పరదాలు కట్టుకుని తిరిగారని, తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేదని విమర్శించారు. ఐదేళ్ల విధ్వంస పాలనలో అడ్డగోలుగా జరిగిన అవినీతిని బయటకు తీయటానికే సగం మంది అధికారులకు సరిపోతుందని ఆరోపించారు. లిక్కర్ దోపిడీలో వేల కోట్ల రూపాయల లెక్కలు ఉన్నాయని, ఆ దోపిడీలో భాగమైన ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు జైలులో మగ్గుతున్నారని అన్నారు. పేదవారికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను కూడా ఆపేసారని విమర్శించారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని గెజిట్ నోట్ విడుదలైతే తట్టుకోలేక రాజధానిపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. దేశంలో వైసీపీ తప్ప అన్ని పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని తెలిపారు.

**అసలు సీఆర్డీఏ పరిధి వైసీపీ తెలుసా?**

హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట ప్రాజెక్టుల ద్వారా రాయలసీమ చివరి భూములకు నీళ్లు వెళుతున్నా ఒక్క మంచి మాట కూడా మాట్లాడలేక పోతున్నారని విమర్శించారు. హైదరాబాదులో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్లు కడుతున్నప్పుడు విషం చిమ్మిన వారే ఇప్పుడు అమరావతిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వ్యాఖ్యానించారు. ఈటీవీ, టీవీ5, ఏబీఎన్ మీడియాలపై ఐదేళ్ల పాటు వేధింపులకు పాల్పడి అధికారం కోల్పోయినా వేషం మార్చలేదని అన్నారు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడానికే అధికారం కావాలా అని ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి రావడం కల్లేనని, ఇకనైనా ఉత్తరకుమార ప్రగల్భాలు మానాలని సూచించారు. అమరావతిలో చంద్రబాబు నిర్మించిన భవనాల్లోనే ఐదేళ్లు పరిపాలన చేశారని గుర్తుచేశారు. మావిగన్ పేరుతో రెచ్చగొట్టాలనుకున్న వైసీపీకి సీఆర్డీఏ పరిధి తెలుసా అని ప్రశ్నిస్తూ ఉమా విమర్శలు కొనసాగించారు.

# మోకాళ్ల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు

**◆నీకే సినిమా అయిపోయింది... వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిన్ను తరిమి కొడతారు : బుద్దా వెంకన్న**




విజయవాడ (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి చెప్పిన మావిగన్ సూత్రాన్ని చూసి ప్రజలు ఛీ కొట్టారని విమర్శించారు. జగన్ అండ్ కోకు వంత పాడుతున్న వారి తీరును ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ చెప్పారని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్ మావిగన్ ట్రోల్స్ నుంచి తప్పుకునేందుకు రాధాకృష్ణ మీద పడ్డారని విమర్శించారు. గురువారం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో బుద్దా వెంకన్న మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్‌లకు.. ఆంధ్రజ్యోతికి సంబంధమేంటనీ ప్రశ్నించారు. పత్రిక కార్యాలయంపై దాడి చేస్తే ఖండించకూడదా అని ప్రశ్నించారు. రాధాకృష్ణపై దాడి చేస్తా, అరెస్టు చేస్తానని బెదిరిస్తావా అని ధ్వజమెత్తారు. ముందు జగన్ తన సొంత మీడియా సాక్షిలో రాసిన నీచపు రాతలకు ఆయనను ఎన్నిసార్లు కొట్టాలి, ఎన్నిసార్లు అరెస్టు చేయాలని నిలదీశారు. జగన్ తల్లి విజయమ్మ ఆయన గురించి లేఖ రాస్తే నీ పత్రికలో రాశావా అని ప్రశ్నించారు.

**లోకేశ్ పాదయాత్ర ద్వారా జగన్‌కు సినిమా చూపించారు..**

అమరావతి మహిళల గురించి జగన్ తన సాక్షి మీడియాలో అనుచితంగా రాశారని.. కానీ భారతీరెడ్డి వాళ్లకు క్షమాపణలు ఎందుకు చెప్పలేదని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిని అవమానిస్తే మద్దతు పలికింది జగన్ కాదా అని ఫైర్ అయ్యారు. రాధాకృష్ణ రాసిన 'కొత్త పలుకు'ను చంద్రబాబు, లోకేశ్ ఖండించలేదని మాట్లాడే హక్కు జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. 'సొంత చెల్లినే తిట్టించిన నువ్వా మహిళల హక్కుల గురించి మాట్లాడేది. నీ మావిగన్ ట్రోల్స్ కాకుండా ఉండటానికే రాధాకృష్ణపై బురద జల్లుతున్నావు. నీవు చెప్పినట్లు రాయని ఛానల్స్, పత్రికలను బెదిరిస్తావా. నీ పాదయాత్రతో చంద్రబాబుకు సినిమా చూపిస్తావా. గతంలో రామ్‌గోపాల్ వర్మతో నువ్వు సినిమాలు తీయిస్తే ప్రజలే ఛీ కొట్టారు. లోకేశ్ తన పాదయాత్ర ద్వారా నీకు ఇప్పటికే సినిమా చూపించారు. చంద్రబాబు వరకు అక్కర్లేదు... లోకేశ్‌కే ట్రైలర్ చూపించలేవు. సాక్షి పేపర్ పెట్టిన నాటి నుంచి అవినీతికి పాల్పడిన వైసీపీ ఎంపీ నుంచి సర్పంచ్‌ల వరకు ఒక్క వార్త అయినా రాశావా. గత ఐదేళ్ల పాలనలో వేల కోట్లు దోచుకుంది మీరు. ఒక్క అవినీతి గురించి అయినా నీ సాక్షిలో రాశావా. సాక్షి.. నీ పత్రిక... ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ పత్రిక.. చంద్రబాబు, లోకేశ్‌లకు నీలాగా పత్రికలు లేవు' అని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

**అమరావతి మహిళల గురించి అనుచితంగా మాట్లాడారు..**

అమరావతి మహిళల గురించి అనుచితంగా మాట్లాడింది వైసీపీ నేతలు కాదా అని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ఏనాడైనా తప్పుగా మాట్లాడామని జగన్ అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పారా అని నిలదీశారు. 'ఏబీఎన్ ఎండీ రాధాకృష్ణ మహిళలను ఎక్కడ అవమానించారు. నీ చుట్టూ ఉన్న వారు నువ్వు తానా అంటే తందానా అంటున్నారని ఘాటుగా చెప్పారు. నీకే సినిమా అయిపోయింది... వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిన్ను తరిమి కొడతారు. నీ తల్లి, చెల్లి ఆవేదన గురించి ఒక్కసారి అయినా నీ సాక్షిలో రాశావా. నువ్వు మళ్లీ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేయిస్తావా. నీకు అసలు నీతులు చెప్పే కనీస అర్హత ఉందా. మేము రాధాకృష్ణకు మద్దతు ఇవ్వడం లేదు... పత్రికా కార్యాలయంపై దాడులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాం. ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి వెళ్లిన నేత ఎవరైనా నాతో బహిరంగ చర్చకు రావాలి. మావిగన్ పేరు జగన్ చెప్పగానే ప్రజలు చేసిన ట్రోల్స్‌తో జగన్ భయపడ్డారు. అందుకే ఇప్పుడు రాధాకృష్ణను అడ్డం పెట్టుకుని అల్లరి చేసేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ నువ్వు అసలు మళ్లీ అధికారంలోకి వస్తావా... పగటి కలలు కంటున్నావ్. పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు' అని బుద్దా వెంకన్న సెటైర్లు గుప్పించారు.

# త్వరలో సుందరమైన పార్కుగా సత్తెనపల్లి డంపింగ్ యార్డు

**●19,000 మెట్రిక్ టన్నుల చెత్త తొలగించి పార్కు ఏర్పాటు**

**●స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి డంపింగ్ యార్డును రానున్న రోజుల్లో సుందరమైన పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. సత్తెనపల్లి పట్టణంలో గురువారం ఆయన పర్యటించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్తెనపల్లి డంపింగ్ యార్డులో 19,000 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాల్సి ఉందన్నారు. గతంలో బయో మైనింగ్ పేరుతో సత్తెనపల్లి డంపింగ్ యార్డులో చెత్త తొలగింపు కార్యక్రమంలో జరిగిన అవినీతిపై విచారణ చేపడతామన్నారు. రూ.15 కోట్ల వ్యయంతో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాజుపాలెం, సత్తెనపల్లి రూరల్, నకరికల్లు, ముప్పాళ్ల మండలాల్లో రూ.5.94 కోట్ల వ్యయంతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంటు ఏర్పాటు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఏర్పాటు, ట్రై సైకిల్లు, డస్ట్ బిన్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లో కోటి మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని, మరో 50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించాల్సివుందని చెప్పారు.

# మహిళల స్వయం ఉపాధికి మంత్రి నారా లోకేష్ అండ

**◆ స్త్రీ శక్తి సంక్షేమం పేరిట నియోజకవర్గంలో శిక్షణ పొందిన 78వ స్త్రీ శక్తి బ్యాచ్... 30 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్‌లు పంపిణీ**



మంగళగిరి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో "స్త్రీ శక్తి సంక్షేమం" కార్యక్రమం ద్వారా మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ఉచితంగా శిక్షణతో పాటు కుట్టుమిషన్లను అందజేస్తున్నారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో శిక్షణ పొందిన 78వ బ్యాచ్ (తాడేపల్లి యూనిట్ బ్యాచ్)కు చెందిన 30 మంది మహిళలకు నారా లోకేష్ సొంత నిధులతో ఉచితంగా కుట్టుమిషన్లు మరియు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని ఆమె కొనియాడారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మహిళలు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి సాధించవచ్చని ఆమె తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడలో ఘనంగా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు

**◆ సమాజ మార్పు కోసం పోరాడిన మహానుభావుడు పూలే**

**◆ గుంటూరులో సన్నాహక సమావేశంలో పాల్గొన్న నేతలు**



గుంటూరు (చైతన్యరథం): గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే 200వ జయంతి సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా కృష్ణ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి మరియు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జయహో పూలే కరపత్రాలను ప్రదర్శిస్తూ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ... పూలే ఒక వ్యక్తి కాదు.. ఒక ఉద్యమం.. సమాజ మార్పు కోసం పోరాడిన మహానుభావుడు.. అణగారిన వర్గాల కోసం మొదటిసారి గళం విప్పిన ధైర్యం... సమాజంలో ఉన్న అన్యాయాలపై నిర్భయంగా పోరాడిన యోధుడు. అప్పటి కాలంలో విద్య అంటే కేవలం కొన్ని వర్గాలకే పరిమితం.. అలాంటి సమయంలో పూలే మహిళలకు, బీసీలకు, దళితులకు విద్య అందించాలని ముందుకొచ్చారు. అణగారిన వర్గాలకు విద్యా హక్కులు, సామాజిక గౌరవం తీసుకురావడానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలపై నిర్భయంగా పోరాడి సమానత్వానికి బాటలు వేసిన మహోన్నత నాయకుడు. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం శనివారం ఉదయం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరుగుతుందని, అనంతరం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే పూలే జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా పాల్గొంటారని తెలిపారు.

**గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ...** విద్య లేకపోతే స్వేచ్ఛ లేదు అనే స్పష్టమైన సందేశంతో మార్పునకు శ్రీకారం చుట్టిన వ్యక్తి పూలే అని అన్నారు. ఆయన స్థాపించిన పాఠశాలలు ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు.. సమానత్వానికి మొదటి అడుగు. మహిళా విద్యకు పునాది వేసిన తొలి సంస్కర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. జ్యోతిరావుపూలే 200వ జయంతి సాధారణ వేడుక కాకూడదు.. పూలే ఆలోచనలను గ్రామ స్థాయి వరకు కూటమి ప్రభుత్వం తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోనేపూడి సాంబశివరావు భౌతికకాయానికి గద్దె అనురాధ నివాళి



గన్నవరం (చైతన్యరథం): గత బుధవారం సాయంత్రం గన్నవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ నాయకులు దోనేపూడి సాంబశివరావు భౌతికకాయానికి గురువారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... సాంబశివరావు పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందించిన నిబద్ధత కలిగిన నాయకుడని పేర్కొన్నారు. పార్టీకి అవసరమైన ప్రతి సందర్భంలో విలువైన న్యాయ సలహాలు అందిస్తూ, కార్యకర్తలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసిన ఆయన న్యాయపరంగా విశేష అనుభవం కలిగిన వ్యక్తి అని తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎన్నికల అఫిడవిట్లు, నామినేషన్ పత్రాలు వంటివి న్యాయపరమైన అంశాలను సాంబశివరావు స్వయంగా చూసుకునేవారని ఆమె వెల్లడించారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌తో సాంబశివరావుకు ఎంతో సన్నిహిత సంబంధం ఉండేదని, తమ కుటుంబంతో ఆప్యాయ అనుబంధం కలిగి ఉండేవారని అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు ఆమె వెల్లడించారు. సాంబశివరావు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ స్మరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని సాంబశివరావుకు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

జోన్-4

(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)

చైతన్యరథం

# చదువుతోనే గిరిజనుల్లో చైతన్యం

- ప్రతి బిడ్డా చదవాలి.. ఉజ్వల భవిష్యత్తు పొందాలి
- జ్యూట్ బ్యాగ్ కుట్టు శిక్షణతో కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదం
- మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): వెంకటాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో జ్యూట్ బ్యాగ్ కుట్టు శిక్షణ పొందిన గిరిజన మహిళలకు సర్టిఫికెట్లతో పాటు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో 45 రోజుల పాటు జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 30 మంది గిరిజన మహిళలకు సర్టిఫికెట్లతో పాటు ఒక్కొక్కరికి రూ.24 వేలు విలువ చేసే జ్యూట్ బ్యాగ్ తయారీ మిషన్ల అందజేశారు. మిషన్లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గిరిజనుల అభ్యున్నతిని తాను నిరంతరం ఆకాంక్షిస్తానని, సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనుల్లో మార్పు రావాలని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను మైదాన ప్రాంతాల్లోనూ అమలు చేయాలని ఇటీవల నెల్లూరుకి వచ్చిన జాతీయ ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను కోరాను. చల్లా యానాదుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి హౌస్ కమిటీ వేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకి విన్నవించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి అన్ని అర్హతలు ఉన్నా వేలాది మంది వాటి ఫలాలు పొందలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే సర్వేపల్లి గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాం. 3 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించాం. ఆ కార్యక్రమానికి హాజరైన అప్పటి కలెక్టర్ ఆనంద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి 11 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం మా వంతుగా 10 గిరిజన కాలనీలను 10 పామాయిల్ కంపెనీలకు దత్తత ఇప్పించాం. మల్లికార్జునపురం గిరిజన కాలనీలోని 280 కుటుంబాలను SEIL కంపెనీ దత్తత తీసుకుంది. 280 కుటుంబాలకు ప్రత్యేక కిట్లు పంపిణీ చేయడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. గిరిజనులను విద్య పరంగా ప్రోత్సహించేందుకు తల్లికి వందనం పథకం ఎంతో దోహదం చేస్తోంది. గొలగమూడిలోని గురుకులంలో అవసరమైన వసతులు కల్పిస్తున్నాం.. జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తాం. పేదరికం నుంచి గిరిజనులను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అధికారులందరూ గిరిజనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

# 72 కోట్లతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో విద్యుత్ వెలుగులు

- పి.ఎం. సూర్య ఘర్ ఉత్సవ్ యోజన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): నియోజకవర్గంలో రూ.72 కోట్లతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో విద్యుత్ వెలుగులు నింపుతున్నామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. పి.ఎం. సూర్య ఘర్ ఉత్సవ్ యోజన ప్రారంభోత్సవ కార్యక్రమం కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం గ్రామంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, అధికారులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కావలి నియోజకవర్గంలోని 5886 మంది ఎస్సీ మరియు ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం రూ. 72,41,90,445 నిధులు ఈ పథకానికి వెచ్చించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువకుని వలే నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంట్లో ఉచితంగా విద్యుత్ వెలుగులు నింపుతున్నారన్నారు. రెండవ విడతలో మరింత మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు కాని వారికి రూ.78,000 సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ అందజేస్తున్నామని తెలిపారు. చలంచర్ల, కొత్తపల్లి, ఆర్ సి పాలెం గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ద్వారా సాగునీటిని అందించడం కోసం కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. కావలి నియోజకవర్గంలో రెండవ పంటకు కూడా నీరు అందిస్తామని, రైతులు నిర్భయంగా పంటలు వేసుకోవచ్చని తెలిపారు.

# మంత్రి నారాయణ సేవా గుణానికి నెల్లూరు నీరాజనం

- పేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్న అపర భగీరథుడు
- రికార్డు స్థాయిలో ఉచిత వైద్య సేవలు.. వేలాది మందికి కంటిచూపు.. వేల మందికి దంత రక్షణ



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్ మహాలక్ష్మమ్మ గుడి సెంటర్‌లో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు, రాష్ట్ర బీసీఎల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న 'నారాయణ నేత్ర జ్యోతి' మరియు 'నారాయణ దంత సురక్ష' కార్యక్రమాలు ఒక మహా యజ్ఞంలా కొనసాగుతున్నాయి. ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటిచూపు రావాలి.. ప్రతి నిరుపేదకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందాలి అనే సంకల్పంతో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఈ శిబిరాల్లో, పూర్తి ఉచితంగా ఇప్పటివరకు సుమారు 3,000 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి, 1,800 మందికి ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ చేయడమే కాకుండా, మరో 1,600 మందికి అత్యుత్తమ దంత వైద్య సేవలు అందించడం విశేషం. కాలువ గట్లపై నివసించే వారు, చేపల వ్యాపారులు మరియు బీడీ కార్మికుల ఆరోగ్యమే ధ్యేయంగా మంత్రి నారాయణ స్వయంగా పర్యవేక్షిస్తున్న ఈ కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు వేలాది మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి. తమ ఆరోగ్యం కోసం ఇంతటి భారీ ఖర్చుతో కూడిన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న మంత్రి నారాయణ సేవా హృదయానికి నిరుపేద ప్రజలు నీరాజనాలు పలుకుతూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ, డివిజన్ ఇన్‌ఛార్జ్ గణేష్, ప్రెసిడెంట్ చెంగయ్య ఆచారి,కో-యూనిట్ అద్దంకి చంద్రశేఖర్ జనరల్ సెక్రటరీ కల్వకుంట్ల భాస్కర్, మరియు మదనంబేటి మునిశేఖర్, కోఆర్డినేటర్ అంజాద్, మౌనిక, స్థానిక టీడీపీ నాయకులు నేతల తదితరులు పాల్గొన్నారు.

# సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం

## చేసుకోవాలి : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామం చెర్లో ఎస్.టి. సంఘంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో దాదాపుగా 3 వేల మందికి 36 కోట్ల రూపాయల నిధులతో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టామని, పెనుబర్తి, కలివెలపాలెం, మాదరాజుగూడూరు, కాకుపల్లి గ్రామాల ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను పరిష్కరించే అందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. త్రీ ఫేజ్ విద్యుత్ పనులు వంద శాతం పూర్తి చేసిన నియోజకవర్గంగా నెల్లూరు జిల్లాలోనే ప్రథమస్థానం సాధించామన్నారు. రాష్ట్రం కోసం నిరంతరం కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, నెల్లూరు ట్యాంక్ సప్లై డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ ఏలూరు శివయ్య నాయుడు, టీడీపీ నాయకులు పల్లంరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, జానాబత్తిన రవి, సుమంత్‌రెడ్డి, జస్వంత్‌రెడ్డి, ఏలూరు శీనయ్య నాయుడు, అలగల మల్లికార్జున, చిట్టేటి రవీంద్రరెడ్డి, తుమ్మతాటి రవి, తాండ్ర పెంచలయ్య, తాండ్ర నాగేంద్ర, జి. మనోహర్, షేక్ సుభాన్ జాన్, జి. అంకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగరంలో పెండింగ్

## అభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి సారించాలి : ఎంపీ కేశినేని శివనాథ్




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేలా అధికారులు దృష్టి సారించాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధిపై అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై నగర అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో ఆగిపోయిన స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యంపై సమీక్ష నిర్వహించారు. స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇప్పటికే రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ శివనాథ్ తెలిపారు. అదే క్రమంలో ప్రజలకు ఇబ్బంది, భారాలు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుదలపై ఎంపీ, అధికారులు సమీక్ష నిర్వహించారు. నగరంలో నగర పాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరులు, కాంప్లెక్స్‌ల ద్వారా వచ్చే ఆదాయం, ఇంకా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్న వాటిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నగరపాలక సంస్థ సమన్వయంతో నగరంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించారు. వాంబే కాలనీ, మధురానగర్ వద్ద రైల్వే వంతెనల నిర్మాణ పరమైన విషయాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలను ఎంపీ చేశారు. నగరంలోని కాల్వల బ్యూటిఫికేషన్‌పై ఎంపీ చిన్ని అధికారులతో చర్చించి ఏ విధంగా కాల్వల బ్యూటిఫికేషన్ చేయాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అతి త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ చిన్ని ఆ సమావేశం నాటికి నగర సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిపై ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్‌లోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... ఇటీవలే నగర పాలక సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయన్నారు. ఆ క్రమంలో నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ నగరానికి కావాల్సిన అవసరాలు మరియు చేపట్టాల్సిన పనుల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధి క్రమంలో అడ్డంకులుగా ఉన్న సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

జోన్-5

(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)

చైతన్యరథం

# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే అమిలినేని

●కూటమి ప్రభుత్వం నిత్యం పర్యవేక్షించి ఆర్డీటీకి FCRA రెన్యూవల్ అయ్యేలా చేసింది

●అడిగిన వెంటనే మా నాయకుడు ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నారు



అనంతపురం (చైతన్యరథం): జిల్లాల్లో 60ఏళ్లకు పైగా ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు 2021లోనే FCRA రెన్యూవల్‌ను కేంద్ర ప్రభుత్వం ఆపేసింది అయితే 2022లో గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోకపోవడం, కనీసం వారి సేవలను కూడా గుర్తించకుండా FCRA రెన్యూవల్‌ను విస్మరించిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడు ఆర్డీటీ స్టేడియంకు వచ్చినప్పుడు మాంచో ఫెర్రర్ వారిని కలసి విన్నవించగా నాడే ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే రెన్యూవల్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలోని ఎమ్మెల్యేల అందరం కలసి మంత్రి నారా లోకేష్‌ని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలసి విన్నవించగా వారు ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర మంత్రులు మన రాష్ట్ర ఎంపీలను ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి ప్రతి రోజు సమీక్షించి పూర్తి స్థాయిలో రెన్యూవల్ అయ్యేలా చేశారని అందుకు ముఖ్యపాత్ర మా యువనాయకులు నారా లోకేష్‌దేనని అందులో నేను కూడా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్న అన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చాలా గొప్ప మనసున్న మనిషని ఎక్కడా కూడా పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. అంతే కాకుండా లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నేరుగా పూర్తి ఖర్చు ప్రభుత్వం భరించేలా ముందస్తుగా ఇస్తూ ప్రజలను ఆదుకుంటోందని అన్నారు. అందులో భాగంగానే నేడు ప్రజావేదికలో మండల పార్టీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 24 మంది బాధితులకు దాదాపు 30 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు.

# స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా అడుగులు వేద్దాం

●కుల, మతాలు, ప్రాంతాల కతీతంగా కూటమి ప్రభుత్వంలో సంక్షేమాభివృద్ధి

●పుట్టపర్తి ఎమ్మెల్యే రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరిక



పుట్టపర్తి (చైతన్యరథం): స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా మనం కలసికట్టుగా ముందడుగు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు మండలం లోచర్ల పంచాయతీలోని మామిళ్ళకుంట క్రాస్‌లో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సుమారు 50 కుటుంబాలకు పైగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో కులమత ప్రాంతాలకతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీకి రాజధాని లేకుండా చేశారన్నారు. రాజధాని పేరుతో మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని నిర్మాణం కోసం 15వేల కోట్లు పోలవరం నిర్మాణం కోసం 12 వేల కోట్లు ఖర్చు చేస్తోంది తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి లక్ష నుంచి 1,50,000 వరకు కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరుతొందని గుర్తు చేశారు. ఇప్పటికే మండలానికి నాలుగు కోట్లకు పైగా సీసీ రోడ్ల నిర్మాణం గోకులం షెడ్లు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మరో 35 కోట్లతో గ్రామాలకు తారు రోడ్లు త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని భావించి లోచర్ల పంచాయతీలోని మామిళ్లకుంట క్రాసులో సుమారు 50 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీలోకి చేరాయని పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు నుంచి ఆదుకుంటామని తెలిపారు. పార్టీలకు చేరిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని దానిని సరి చేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం పెట్టిందన్నారు. అనంతరం గ్రామాలకు లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడి నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. 59వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం ఓర్వకల్లులో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్

●తిరుపతి విమానాశ్రమయంలో మర్యాదపూర్వక భేటి



తిరుపతి/రాప్తాడు (చైతన్యరథం): భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.

# పులివెందుల టీడీపీ క్యాడర్‌తో బీటెక్ రవి సమీక్ష



పులివెందుల (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలతో ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి లబ్దిదారునికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పించాం

●ఈ ఏడాది గన్నవరం నుంచి హజ్ యాత్రకు..

●భోజన వసతి సౌకర్యాల విషయంలో ఎలాంటి లోటు లేదు

●గన్నవరం సమావేశంలో మంత్రి ఫరూక్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




గుంటూరు (చైతన్యరథం): హజ్ యాత్రికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి సౌకర్యాలు కల్పించేందుకుగాను గురువారం విజయవాడలోని గన్నవరం వద్ద ఎస్ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ నజీజ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హజీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. గతంలో హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారని ఈ ఏడాది నుంచి గన్నవరం నుంచి వెళ్లేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేసిందని తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతారని, వీరి కోసం గన్నవరంలో భోజన వసతి సదుపాయాలు కల్పించామని తెలిపారు. హజీలు ప్రత్యేక ప్రార్ధనలు చేసుకునేందుకుగాను ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. అజీలు బయలుదేరినప్పటి నుంచి వారి ప్రయాణ భద్రత సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. మౌజన్లు, ఇమామ్‌ల గౌరవ వేతనం గత ప్రభుత్వం పెండింగ్ పెడితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసినట్లు వెల్లడించారు. అమరావతిలో హౌస్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, దీనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ముస్లింల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

# అనంతపురం నుంచి అమెరికా వరకు

## మూలకణ పరిశోధనలో 'విశ్వ విజేత'

## డాక్టర్ సుభద్ర ద్రావిడ స్ఫూర్తి గాథ




**సైన్స్‌పై అచంచలమైన నమ్మకం, అంతుచిక్కని వ్యాధులకు పరిష్కారం కనుగొనాలనే తపన ఒక మహిళను ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా నిలబెట్టాయి. మూలకణ సాంకేతికత (Stem Cell Technology) ఆధారిత ఔషధ పరిశోధనలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్న 'ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్' ఫౌండర్ డాక్టర్ సుభద్ర ద్రావిడ ప్రయాణం నేటి తరం పరిశోధకులకు ఒక గొప్ప దిక్సూచి.**

**(చైతన్యరథం ప్రతినిధి-అమరావతి)**

అనంతపురంలో పుట్టి, అమెరికా, కెనడాల్లో టాప్ సైంటిస్టుగా పనిచేస్తున్న సుభద్ర అక్కడ ఉన్న సౌకర్యాల కంటే తన దేశంలో ఉన్న అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చారు. 2009లో భారత్‌కు తిరిగి వచ్చి 'ట్రాన్స్‌సెల్' సంస్థను స్థాపించారు. లాభాల కోసం కాకుండా, నయం కాని వ్యాధులకు తక్కువ ఖర్చుతో చికిత్స అందించడమే లక్ష్యంగా అడుగులు వేశారు. సొంత గడ్డపై పరిశోధనల కోసం.. కోట్logic కొలువు వదిలారు,

**ప్రపంచ రికార్డు: ఒకేసారి 26 పేటెంట్లు**

సాధారణంగా ఒక కొత్త మందును అభివృద్ధి చేయడానికి వేల కోట్లు ఖర్చవుతుంది. కానీ సుభద్ర కేవలం 100 కోట్లతోనే అత్యంత కచ్చితత్వంతో కూడిన ఔషధాలను తయారు చేయవచ్చని నిరూపించారు.

**రికార్డు విజయం:** మూలకణ పరిశోధనలో ఒకేసారి 26 పేటెంట్లు దాఖలు చేసిన తొలి చిన్న తరహా కంపెనీగా ట్రాన్స్‌సెల్ రికార్డు సృష్టించింది.

**వైద్య విప్లవం:** క్యాన్సర్ (సాలిడ్ ట్యూమర్స్), అల్జీమర్స్ వంటి మొండి వ్యాధుల కోసం ఏడు రకాల బ్లాక్‌బస్టర్ ఫార్ములేషన్స్ కనుగొన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న క్లినికల్ ట్రయల్స్ విజయవంతమైతే భారత చరిత్రలోనే సంపూర్ణంగా దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి ఔషధాన్ని అందించిన ఘనత సుభద్ర ద్రావిడకే దక్కుతుంది.

ఆమె చేస్తున్న కృషికి 'మేక్ ఇన్ ఇండియా ఉమెన్ ఎంట్రప్రెన్యూర్', 'ఆల్ ఇండియా అచీవర్స్ అవార్డ్' వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు వరించాయి.

### ఒంటరి పోరాటం నుంచి అద్భుత ప్రగతి వరకు

డాక్టర్ సుభద్ర తన ప్రయాణాన్ని ఒకే ఒక్క వ్యక్తితో (One Woman Army) ప్రారంభించారు. మొదటి ఏడాది సంస్థకు వ్యవస్థాపకురాలిగా, కార్మికురాలిగా, మార్కెటింగ్ ప్రతినిధిగా.. ఇలా అన్ని బాధ్యతలను ఆమె స్వయంగా భుజాన వేసుకున్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా, సైన్స్‌ను సామాన్యులకు ఉపయోగపడేలా మార్చాలనే లక్ష్యంతో ఆమె అడుగులు వేశారు. ల్యాబ్‌ల ఏర్పాటు, సరైన బృందాన్ని ఎంచుకోవడం, పేటెంట్ హక్కులను సాధించడం వంటి ప్రతి దశలోనూ ఆమె తనదైన ముద్ర వేశారు.



### అపార అనుభవం

కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ ఒట్టావా నుండి పీహెచ్‌డీ పూర్తి చేసిన సుభద్ర గారికి అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా అనుభవం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా, హైదరాబాద్‌లోని జవీవీడీ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలలో ఆమె చేసిన పని, ట్రాన్స్‌సెల్ సంస్థను బయోటెక్ రంగంలో అగ్రగామిగా నిలబెట్టడానికి పునాదులు వేసింది.

### సవాళ్లను అధిగమిస్తూ...

ఒక బయోటెక్ సంస్థను నడపడం అంటే నిరంతర సవాళ్లతో కూడుకున్న పని. కేవలం అమ్మకాలను పెంచు కోవడమే కాకుండా, కొత్త టెక్నాలజీని కనిపెట్టడం, పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించడం మరియు సరైన నైపుణ్యం కలిగిన వ్యక్తులను బృందంలోకి తీసుకోవడం వంటి సవాళ్లను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారు. "మనం ఒక విషయాన్ని బలంగా కోరుకుంటే, ఈ విశ్వమంతా అది నెరవేరడానికి సహకరిస్తుంది" అనే పౌలో కోయెల్హో మాటలను ఆమె బలంగా నమ్ముతారు.



### కుటుంబ ప్రోత్సాహం

వ్యాపార ఒత్తిడిలోనూ కుటుంబం అందించే బేషరతు మద్దతు తన విజయానికి మూలమని ఆమె పేర్కొంటారు. ముఖ్యంగా ఆమె భర్త చేతి వంట అంటే ఆమెకు ఎంతో ఇష్టం. పని మరియు జీవితం తనకు వేర్వేరు కావని, రెండింటినీ సమానంగా ఆస్వాదిస్తానని ఆమె చెబుతారు. ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం, రాయడం, ట్రెకింగ్ చేయడం మరియు రాత్రి వేళ ఆకాశంలోని నక్షత్రాలను గమనించడం ఆమెకు ఉన్న కొన్ని ప్రత్యేకమైన అభిరుచులు.

### భవిష్యత్తు లక్ష్యాలు

రాబోయే కాలంలో క్యాన్సర్ పరిశోధన, డెంటల్ ఇంప్లాంట్స్ మరియు బయోబ్యాంకింగ్ రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు చేయడానికి ట్రాన్స్‌సెల్ సిద్ధమవుతోంది. ఆసియా ఖండం వ్యాప్తంగా తన సేవలను విస్తరించి, బయోటెక్ రంగంలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేయడమే డాక్టర్ సుభద్ర ద్రవిడ లక్ష్యం.



### స్ఫూర్తి ప్రదాత

"నేను నమ్మిన సైన్స్ నన్ను మోసం చేయదు" అని గర్వంగా చెప్తారు సుభద్ర. 40 ఏళ్ల వయసులోనే భారతీయ మేధస్సును ప్రపంచ వేదికపై సగర్వంగా చాటారు ఆమె. మన తెలుగు తేజం సాధిస్తున్న ఈ విజయం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప స్ఫూర్తి దాయకం.

---

## 11న హారిస్‌బర్గ్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**పెన్సిల్వేనియా:** అమెరికాలోని పెన్సిల్వేనియాలో ఉన్న తెలుగు వారందరినీ ఒకచోటికి చేరుస్తూ హారిస్‌బర్గ్ తెలుగు సంఘం (HTA) శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనుంది. ఏప్రిల్ 11వ తేదీ శనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

ఈ ఏడాది ఉగాది ఉత్సవాల్లో భాగంగా సుమారు 30కి పైగా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దాదాపు 400 మందికి పైగా కళాకారులు ప్రతిభ చాటనున్నారు. ఈ ప్రోగ్రాం అందరినీ అలరించేలా చేసేందుకు 60 మంది కో-ఆర్డినేటర్లు, 20 మంది యాంకర్లు కష్టపడుతున్నారు.

స్థానిక 'మౌంటైన్ వ్యూ మిడిల్ స్కూల్' (Mountain View Middle School) వేదికగా వేడుకలు జరుగుతాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమ య్యే కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

వచ్చిన అతిథుల కోసం ప్రత్యేకంగా 'ఎర్లీ బర్డ్ రాఫిల్' నిర్వహిస్తున్నారు. లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన వారికి బంగారు గొలుసు, వెండి నాణేలను బహుమతులుగా అందజేస్తారు. రుచికరమైన విందు భోజనాల ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి.

హెచ్‌టీఏ అధ్యక్షుడు మునికుమార్ గిల్లా, ప్రధాన కార్యదర్శి సంతోష్ మిట్టపల్లి, ఎంటర్‌టైన్‌మెంట్ కో-ఆర్డినేటర్ మన్మోహన్‌రావు లక్కరాజు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగే ఈ వేడుకకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.ourhta.org వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.



## డల్లాస్‌లో క్రీడోత్సాహం

### 'దారా' ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు

### ప్రవాస భారతీయుల నుంచి విశేష స్పందన

**డల్లాస్:** క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, కమ్యూనిటీని ఏకం చేయడం లక్ష్యంగా డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ (దారా) ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. కమ్యూనిటీని క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో వరుసగా మూడో ఏడాదీ జరిపిన ఈ టోర్నీకి డల్లాస్ ప్రాంతం నుంచి విశేష స్పందన లభించింది. మ్యాచులు హోరాహోరీగా సాగగా జట్ల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ విజయానికి రమేష్ రెడ్డి దండేల అందించిన సహకారం మరువలేనిదని 'దారా' ప్రెసిడెంట్ వీరశివారెడ్డి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నుంచి గేమ్‌ల నిర్వహణ వరకు ఆయన ఎంతో శ్రమించారు. విజేతలకు అందజేసిన ఆకర్షణీయమైన ట్రోఫీలను గౌతమ్ కాసిరెడ్డి సమకూర్చారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పీఆర్ మేనేజర్ నాగేశ్వర్ అల్లగడ్డ ఈ టోర్నమెంటు దృశ్యాలను కెమెరాలో బంధించి కార్యక్రమ విశేషాలను డాక్యుమెంట్ చేశారు. టోర్నమెంట్ విజయవంతం కావడంలో అనేక మంది సభ్యులు సహకారం అందించారు. వారిలో సతీష్ బొమ్మినేని, సునీల్ దేవిరెడ్డి, కృష్ణారెడ్డి కోదూరు, చైతన్య నాల, అమర్ కలకడ, శ్రీని అన్నారెడ్డి, సాగర్ పల్ల, ప్రవీణ్ పల్ల, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, గురు నరేష్, హరి సింగం, భాస్కర్ గండికోట, మధు మల్లు, చిన్న సత్యం, మహేష్, చంద్ర పొట్టిపాటి, పార్థసారథి, అమర్, ఇమ్రాన్ బంగష్, సందీప్ ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అవిశ్రాంతంగా శ్రమించిన వాలంటీర్లకు 'దారా' బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

ఈ టోర్నమెంటు ద్వారా లభించిన మద్దతుతో సమాజంలోని పేదలకు, వెనుకబడిన వర్గాలకు సహాయం చేసే తమ సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా కొనసాగిస్తామని 'దారా' ప్రెసిడెంట్ వీరశివారెడ్డి లేవక స్పష్టం చేశారు. క్రీడాకారులు, స్పాన్సర్లు, మద్దతుదారులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## చికాగోలో మే 3న బ్యాడ్మింటన్ టోర్నీ

### తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**చికాగో:** తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో (TAGC) క్రీడాభిమానుల కోసం భారీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తోంది. మే 3వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి నేపర్‌విల్లేలోని 'ప్లే ఎన్ థ్రైవ్' (Play N Thrive) వేదికగా పోటీలు జరుగుతాయి.

**అన్ని విభాగాల్లో పోటీలు:**

ఈ టోర్నమెంట్‌లో బాలురు, బాలికలు, పురుషులు, మహిళలకు వేర్వేరుగా సింగిల్స్, డబుల్స్ విభాగాలు ఉన్నాయి. పెద్దల కోసం 'మిక్స్‌డ్ డబుల్స్' విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. వయసు ఆధారంగా యూత్ (10-18 ఏళ్లు), అడల్ట్స్ (19 ఏళ్ల పైబడిన వారు) కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తారు.

**రిజిస్ట్రేషన్ వివరాలు:**

ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 28వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలి. సభ్యులకు 15 డాలర్లు, సభ్యత్వం లేని వారికి 25 డాలర్లు ప్రవేశ రుసుముగా నిర్ణయించారు. ఆసక్తి గల వారు www.tagc.org వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు.

**నిర్వాహకుల పర్యవేక్షణ:**

టాగ్ ప్రెసిడెంట్ అర్చన పొద్దుటూరి నాయకత్వంలో స్పోర్ట్స్ చైర్ శ్రీనివాస్ నాగిరెడ్డి, కో-చైర్ చెన్నా కృష్ణ, 2026 ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు టోర్నమెంట్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. క్రీడాకారులు నైపుణ్యం చాటుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని, తెలుగు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు sports@tagc.orgకు ఈ-మెయిల్ చేయవచ్చు.

చైతన్యరథం

# బెంగాల్‌లో మార్పు తుఫాన్ మొదలైంది

## కరుణ లేని ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలి - హల్దియా బహిరంగ సభలో ప్రధాని మోదీ



హల్దియా: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం హల్దియా లో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. రాష్ట్రంలో మార్పు తుఫాన్ మొదలైందని, ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం మేదినీపూర్, నందిగ్రామ్ ప్రజలు మార్పు కోసం ఏ బాటను చూపించారో, నేడు మొత్తం పశ్చిమ బెంగాల్ అదే మార్గంలో నడుస్తోందని ప్రధాని అన్నారు. 'నందిగ్రామ్‌లో గతంలో జరిగిన అద్భుతం, ఈసారి భవానీపూర్‌తో పాటు బెంగాల్ వ్యాప్తంగా పునరావృతం కాబోతోంది' అని ఆయన పేర్కొన్నారు. టీఎంసీ ప్రభుత్వం కేవలం అణచివేతకు, అవినీతికి ప్రాధాన్యం ఇస్తోందని, దీనిని ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. ఒకప్పుడు భారతదేశ పారిశ్రామిక కేంద్రంగా ఉన్న హల్దియాలో నేడు ఫ్యాక్టరీలు మూతపడ్డాయని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. 'హల్దియాలో పరిశ్రమలు మూతపడ్డాయి, కానీ చొరబాటుదారులు, నేరస్థుల దుకాణాలు మాత్రం బాగా సాగుతున్నాయి' అని ఆయన విమర్శించారు. బెంగాల్‌ను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించ డానికి బీజేపీ 6 గ్యారెంటీలను ఇస్తోందని ఆయన ప్రకటించారు. అందులో ముఖ్యంగా భయం లేని వాతావరణం, చట్టబద్ధమైన పాలన, అన్ని కుంభకోణాలపై విచారణ, బాధ్యులకు జైలు శిక్ష, 7వ పే కమిషన్ అమలు వంటి హామీలు ఉన్నాయి. రాష్ట్రంలోని యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని, బెంగాల్ వైభవాన్ని పునరుద్ధరించాలంటే ఈ కరుణ లేని ప్రభు త్వానికి వీడ్కోలు పలకడం అత్యంత ఆవశ్యకమని మోదీ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం అధికారం కోసం కాదని, బెంగాల్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ఆయన స్పష్టం చేశారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో 294 స్థానాలకు గాను ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మే 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.



## నారీ శక్తికి పట్టం కడదాం

- రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలకండి
- 16న పార్లమెంటు ప్రత్యేక సమావేశం
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

కానున్న రోజుల్లో దేశంలో పండుగ వాతావరణం పరిఢవిల్ల నుంది. వివిధ రాష్ట్రాల్లో ఒరిగే ఈ పర్వదినాల ఆనందోత్సాహాల్లో ప్రజలు మునిగి తేలనున్నారు. ఈ పండుగలు జరుపుకునే భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు ఈనెల 11న మనం మహాత్మా పూలే ద్విశతాబ్ది ఉత్సవాలను ప్రారంభిం చనున్నాం. ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించనున్నాం. మన హృదయాల్లో నవ స్ఫూర్తిని నింపే ఈ ప్రత్యేక సందర్భాలను అస్వాదించడంతో పాటు దేశం ఒక చారిత్రక ఘడియ ముంగిట నిలుచుంది. ఇది మన ప్రజాస్వామ్య పునాదుల్ని బలోపేతం చేసే ఇవకాశాన్ని ఇవ్వడంతోపాటు సమానత్వానికి సమష్టిగా పట్టుబడి ఉన్నామని తెలిపే సందర్భాన్ని మన ముందు ఆవిష్కరించనుంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ ఇచ్చించే బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపేందుకు.. మన పార్లమెంటు ఈ నెల 16న పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ సమావేశం దేశంలోని కోట్లాది మహిళల ఆకాంక్షలను ప్రతిఫలించనుంది. చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలన్న సంకల్పం, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. ఈ ఘడియన సమష్టిగా ముందుకు రావాలి. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేందుకు ఏకాభిప్రాయంతో ముందుకురావాలి. అత్యున్నత ప్రజాస్వామ్య విలువల్ని ప్రతిబింబించేలా ప్రవర్తిద్దామని పిలుపునిచ్చారు.

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

న్యూఢిల్లీ: అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటివరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిం చింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ ఏడాది మార్చి రెండో వారంలో



దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించ నున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## అస్సాంలో బీజేపీ క్లీన్ స్వీప్ ఖాయం

### కేంద్ర నౌకాయాన మంత్రి సర్బానంద సోనోవాల్

డిబ్రూగఢ్: అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం పోలింగ్ జరిగింది. కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తన స్వగ్రామమైన డిబ్రూగఢ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని నమోదు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సుమారు 100 స్థానాలను కైవసం చేసుకుంటుందని సోనోవాల్ చెప్పారు. 'ఎన్నికల ప్రచారం ప్రారంభమైన మొదటి రోజు నుంచీ నేను ఇదే చెబుతున్నాను. ప్రజల నుంచి వస్తున్న స్పందన




చూస్తుంటే మా కూటమి వంద సీట్లకు పైగా గెలవడం ఖాయం' అని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలు సామాజిక న్యాయాన్ని, మెరుగైన జీవన ప్రమాణాలను కోరుకుంటున్నారని, మోదీ ప్రభుత్వం ఆ దిశగా ఎంతో కృషి చేసిందని సోనోవాల్ అన్నారు. అస్సాంను అభివృద్ధి పథంలో నడిపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం కల్పించిందని, అందుకే ప్రజలు మోదీ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నారని ఆయన వివరించారు. కాగా, అస్సాంలోని మొత్తం 126 నియోజకవర్గాలకు ఈరోజు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, ఉదయం 11 గంటల సమయానికి సుమారు 39 శాతం పోలింగ్ నమోదైంది.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల మంది ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేస్తున్నారు. అస్సాంతో పాటు కేరళ, పుదుచ్చేరిలలో కూడా నేడు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉండగా, కాంగ్రెస్ తన పూర్వవైభవం కోసం గట్టిగా పోరాడుతోంది.

## ముంబై విమానాశ్రయంలో భారీ అగ్నిప్రమాదం



ముంబై: ముంబై నగరంలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం టెర్మినల్ 1 బిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విమానాశ్రయ టెర్మినల్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికు లు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ అధికారులు పోలీసులు, అగ్నిమాకప దళానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కొద్దిసేపటికే అగ్నిమాకప యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకుని చేరుకుని మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదం కేవలం టెర్మినల్ గ్రౌండ్ ఫ్లోర్‌కే పరిమితమైందని తెలుస్తోంది. అయితే, మంటలు చెలరేగడానికి గల అసలు కారణాలు ఇంకా తెలియరాలేదు. ముంబై అగ్నిమాపక దళం ముఖ్య అధికారి రవీంద్ర అంబుల్గేకర్ ప్రకారం.. 'టెర్మినల్ లోపల ఉన్న కేబుల్ ట్రేలు మరియు స్విచ్ బాక్సులలో మంటలు చెలరేగాయి. అంతేకాకుండా, ఈ అగ్నిప్రమాదం టెర్మినల్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌కే పరిమితమైనట్లు తెలిసింది. సమాచారం అందిన వెంటనే, ముంబై అగ్నిమాపక దళం, పోలీసులు, వార్డు సిబ్బంది మంటలను కంట్రోల్‌లో చేశారు. అయితే, ఈ ప్రమాదం ఎలా జరిగింది? అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు' అని అన్నారు.

# లెబనాన్‌తో చర్చలు: నెతన్యాహు



గల్ఫ్‌లో శాంతిస్థాపనపై ఆశలు చిగురించేలా ఇజ్రాయెల్ తాజాగా కీలక ప్రకటన చేసింది. లెబనాన్‌తో శాంతి చర్చలు ప్రారంభించమని తమ అధికార యంత్రాంగాన్ని ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తాజాగా తెలిపారు. బుధవారం లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన భారీ దాడుల్లో 200 పైచిలుకు మంది మరణించారు. ఈ దాడులపై ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైన నేపథ్యంలో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తప్పవన్న భయాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శాంతి చర్చల దిశగా ఇజ్రాయెల్ ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేరుగా చర్చలు జరపాలని లెబనాన్ పదే పదే అభ్యర్థించింది. ఈ నేపథ్యంలో చర్చలను వీలైనంత త్వరగా ప్రారంభించమని నేను మా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాను' అని ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. హెజ్‌బొల్లాకు ఆయుధాలు దక్కకుండా చేయడం, లెబనాన్‌తో శాంతిస్థాపనపై తాము దృష్టిసారిస్తామని తెలిపారు. అంతకుముందు లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవోన్ కూడా కీలక ప్రకటన చేశారు. హింసాత్మక ఘటనలకు ఫుల్ స్టాప్ పడనిదే ముందుకు సాగలేమని స్పష్టం చేశారు. కాల్పుల విరమణతోనే చర్చలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ దిశగా ఇప్పటికే దౌత్యమార్గాల్లో ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ ప్రతిపాదనకు మద్దతు ఉందని తెలిపారు. ఇక మార్చి 2న ఇరాన్ మద్దతుతో హెజ్‌బొల్లా దాడులకు దిగిన నేపథ్యంలో ఇజ్రాయెల్ కూడా ప్రతిదాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. లెబనాన్ వర్గాల కథనం ప్రకారం, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివకూ సుమారు 1,700 మంది మరణించారు. మరో పది లక్షల మంది తాము ఉంటున్న ప్రాంతాలను వీడి వలసపోయారు. ఇక హెజ్‌బొల్లాకు చెందిన సుమారు 400 మంది ఫైటర్లు కూడా మరణించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# హర్మూజ్ టోల్‌కు మేం వ్యతిరేకం

## - స్పష్టం చేసిన ఐరోపా సమాఖ్య



హర్మూజ్ జలసంధి మీదుగా రవాణాకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని ఐరోపా సమాఖ్య గురువారం స్పష్టం చేసింది. హోర్ముజ్ మీదుగా నౌకలను అనుమతించేందుకు ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న ఇరాన్ వ్యాఖ్యలపై ఈ మేరకు ఈయూ స్పందించింది. 'అంతర్జాతీయ చట్టాల ప్రకారం, రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. ఎలాంటి చెల్లింపుల, టోల్ ఫీజుల వసూలు ఉండకూడదు' అని యూరోపియన్ కమిషన్ ప్రతినిధి తెలిపారు. రవాణాకు స్వేచ్ఛ ప్రజావసరమని అన్నారు. ఈ స్వేచ్ఛకు ఎలాంటి అవరోధం ఉండకూడదని స్పష్టం చేశారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ స్పందించారు. ఇరాన్‌తో పాటు దాని మిత్రదేశాలన్నీ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగమేనని అన్నారు. ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పారు. ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు కాల్పుల విరమణ ఉల్లంఘనే అని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్పష్టం చేశారు. మోసానికి, కట్టుబాటు లేకపోవడానికి సంకేతమని స్పష్టం చేశారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే చర్చలు నిరర్థకంగా మారతాయని అన్నారు. తమ వేళ్లు ట్రిగ్గర్ మీదే ఉన్నాయని మరోసారి హెచ్చరించారు. లెబనీస్ సోదరసోదరీమణులను ఇరాన్ ఎన్నటికీ ఒంటరిగా వదిలిపెట్టదని అన్నారు. ఇక గురువారం తమపై ఎలాంటి దాడులు జరగలేదని సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్, ఒమాన్ దేశాలు పేర్కొన్నాయి. ఫిబ్రవరి 28 తరువాత గల్ఫ్ దేశాలు ఇలాంటి ప్రకటన చేయడం ఇదే తొలిసారి. యుద్ధ విరమణ దిశగా ఇరాన్ బుధవారం తన 10 పాయింట్ల ప్లాన్‌ను అమెరికా ముందు పెట్టిన విషయం తెలిసిందే. ఇరాన్ యూరేనియం శుద్ధి కార్యక్రమాలపై ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# హర్మూజ్‌పై ఇరాన్ కీలక ప్రకటన

హర్మూజ్ జలసంధిపై ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ గురువారం కీలక ప్రకటన చేసింది. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించాలని భావిస్తున్న అన్ని నౌకలు సముద్ర భద్రతా సూత్రాలకు అనుగుణంగా.. సముద్రపు మైన్ల (నీటి అడుగున ఉండే బాంబులు) వల్ల జరిగే ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలి' అని పేర్కొంది. జలసంధిలో ఇటీవల జరిగిన సైనిక ఘర్షణల వల్ల అక్కడ సముద్రపు మైన్లు ఉన్నాయని, అవి వాణిజ్య నౌకలకు ప్రమాదకరమని ఇరాన్ పేర్కొంది. నౌకలు ఈ మైన్లను ఢీకొంటే భారీ పేలుళ్లు జరిగే అవకాశం ఉన్నందున, సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని సూచించింది.

# హెజ్బొల్లా నేత హతం: ఇజ్రాయెల్ ప్రకటన

లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లాకు చెందిన మరో కీలక నేతను మట్టుపెట్టినట్టు ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) గురువారం ఎక్స్ వేదికగా తెలిపింది. హెజ్‌బోల్లా చీఫ్ నజీమ్ ఖాసిమ్‌కు బంధువు, వ్యక్తిగత సలహాదారుడైన అలీ యూసుఫ్ హార్షీ తమ దాడుల్లో కన్నుమూసినట్టు తెలిపింది. బుధవారం బీరుట్ నగరంలో జరిపిన దాడుల్లో యూసుఫ్ అలీ మరణించినట్టు పేర్కొంది. ఆయుధాలు, దళాలను తరలించేందుకు హెజ్‌బొల్లా ఉపయోగించే రెండు మార్గాలపై దాడులు చేశామని ఐడీఎఫ్ తెలిపింది. వీటితో పాటు దక్షిణ లెబనాన్‌లో హెజ్‌బొల్లాకు చెందిన 10 ఆయుధాల నిల్వ కేంద్రాలు, సంస్థ కార్యాలయాలపై దాడులు చేశామని వెల్లడించింది. హెజ్‌బొల్లా చీఫ్ వ్యవహారాల్లో యూసుఫ్ ఖార్షీ కీలకంగా వ్యవహరించేరని పేర్కొంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో అమెరికా–ఇరాన్‌ల కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రతికూల ప్రభావం ఆందోళనలు పెరుగుతున్నాయి. బుధవారం లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 182 మంది మరణించగా 800 మందికి పైగా గాయపడ్డారు. బీరుట్‌లోని హెజ్‌బొల్లా నేతలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ కేవలం 10 నిమిషాల్లోనే 100 మిసైల్స్‌ను ప్రయోగించింది. బీరూట్‌తో పాటు దక్షిణ లెబనాన్, బేకా వ్యాలీలో ఈ దాడులు చేసింది.



# ఐరోపా దేశాలకు ట్రంప్ అల్టిమేటమ్

## హర్మూజ్ మీదుగా రాకపోకలకు కలిసిరావాలి స్పష్టమైన ప్రణాళికలు సమర్పించాలని డిమాండ్

గల్ఫ్‌లో కాల్పుల విరమణ వేళ అమెరికా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యల వైపు అడుగులు వేస్తోంది. హర్మూజ్ మీదుగా రాకపోకలకు భద్రత కల్పించేందుకు ఐరోపా దేశాలు కూడా రంగంలోకి దిగాలం టూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తేల్చిచెప్పారు. ప్రకటనలతో సరిపెట్టకుండా స్పష్టమైన ప్రణాళికలను సమర్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని నాటో ప్రతినిధి ఒకరు ధ్రువీకరించారు. స్పష్టమైన ప్లాన్స్ కావాలని ఐరోపా దేశాలను అమెరికా కోరినట్టు వెల్లడించారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో కూడా ట్రంప్ ఐరోపా దేశాలపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐరోపాపై ఒత్తిడి తెస్తే తప్ప వారు సమస్య తీవ్రతను అర్థం చేసుకోలేకపోవడం విచారకరమని కామెంట్ చేశారు. అంతకు ముందు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టెతో కూడా ట్రంప్ సమావేశం అయ్యారు. ఈ వివరాలను ఐరోపా దేశాలతో మార్క్ పంచుకున్నారు. హోర్ముజ్‌పై ట్రంప్ స్పష్టమైన హామీలు కోరుతున్నారని ఐరోపా దేశాలకు స్పష్టం చేశారు. వారి ప్రణాళికలను వీలైనంత త్వరగా సమర్పించాలని కోరారు. హర్మూజ్‌ను తెరిపించేందుకు సహకరిస్తామని యూకే సారథ్యంలోని 40కి పైగా దేశాలు ఇదివరకే హామీ ఇచ్చాయి. ఈ దిశగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రస్తుతం యూఏఈ పర్యటనలో ఉన్నారు. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చే అవకాశం ఉందన్న భయాలు పెరుగుతున్నాయి. ఒప్పందానికి తూట్లు పడి పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారొచ్చన్న ఆందోళన నెలకొంది.

## యూఎస్‌తో చర్చలు

### - ఇరాన్ అణు ఇంధన సంస్థ చీఫ్ కీలక వ్యాఖ్య



యూఎస్‌తో చర్చలకు సంబంధించి ఇరాన్ అణు ఇంధన సంస్థ అధిపతి మొహమ్మద్ ఎస్లామీ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూరేనియం శుద్ధి తమ హక్కు అని ఆయన అన్నారు. యూఎస్‌తో కాల్పుల విరమణ చర్చల్లో భాగంగా ఈ హక్కుకు రక్షణ అవసరమని చెప్పారు. ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ స్మృత్యర్థం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో గురువారం ఎస్లామీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఈ కామెంట్స్ చేశారు. కానీ ఈ హక్కు గురించి ఎవరూ మాట్లాడట్లేదని కూడా అన్నారు. ఇరాన్‌తో చర్చల్లో ఈ అంశాన్ని చేర్చేందుకు యూఎస్ విముఖత వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వారాంతంలో యూఎస్, ఇరాన్‌లు ఇస్లామాబాద్ వేదికగా కాల్పుల విరమణపై చర్చించనున్న నేపథ్యంలో ఎస్లామీ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే, కాల్పుల విరమణ ఒప్పందాన్ని లెబనాన్‌కూ విస్తరించాల్సిన అవసరం ఉందని యూకే విదేశాంగ శాఖ మంత్రి ఇవెట్ కూపర్ అభిప్రాయపడ్డారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రం అవడం ఆందోళనకరమని అన్నారు. ఇప్పటికే అక్కడ మానవసంక్షోభం తలెత్తిందని, ప్రజల వలసలు పెరిగాయని అన్నారు. ప్రస్తుతం బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యూఏఈ పర్యటనలో ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మరింత కాలం పాటు కొనసాగేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.





# చెలరేగిన ముకుల్ చౌదరి

***- లక్నో సూపర్ జెయింట్స్‌కు అద్భుత విజయం***

కోల్‌కతా: ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విజయ పరంపర కొనసాగిస్తోంది. కోల్‌కతా వేదికగా గురువారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో లక్నో మూడు వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. ఓటమి ఖాయమనుకున్న దశలో అనామక ఆటగాడు ముకుల్ చౌదరి ఆకాశమే హద్దుగా చెలరేగి లక్నోకు అద్భుత విజయాన్ని అందించాడు.

182 పరుగుల లక్ష్య ఛేదనలో లక్నో 128 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కేకేఆర్ విజయం లాంఛనమే అని అందరూ భావిస్తున్న తరుణంలో ముకుల్ చౌదరి (27 బంతుల్లో 54 నాటౌట్: 2 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసం సృష్టించాడు. ఆయుష్ బదోని (54) కూడా హాఫ్ సెంచరీతో రాణించాడు. చివరి 18 బంతుల్లో 43 పరుగులు కావాల్సిన దశలో ముకుల్ సిక్సర్ల వర్షం కురిపించి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

**కేకేఆర్‌ను దెబ్బతీసిన గ్రీన్..**

రూ.25.20 కోట్ల భారీ ధర కలిగిన కామెరూన్ గ్రీన్ ఈ మ్యాచ్‌లో కేకేఆర్ కొంపముంచాడు. కీలకమైన 19వ ఓవర్‌లో ముకుల్ చౌదరి అతడి బౌలింగ్‌లో రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో సహా 16 పరుగులు పిండుకున్నాడు. దీంతో ఆఖరి ఓవర్‌లో లక్నో సమీకరణం 14 పరుగులకు తగ్గింది. చివరి ఓవర్‌లోనూ రెండు సిక్సర్లు బాదిన ముకుల్, ఆఖరి బంతికి సింగిల్ తీసి లక్నోను గెలిపించాడు. రూ. 2.6 కోట్ల ముకుల్ చౌదరి అసాధారణ ఆటతో మెరిస్తే, భారీ ధర పలికిన గ్రీన్ వైఫల్యం కేకేఆర్‌కు మూడో పరాజయాన్ని మిగిల్చింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (41), అంగ్‌క్రిష్ రఘువంశీ (45) రాణించారు. ఆఖర్లో కామెరూన్ గ్రీన్ (32 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్ (39 నాటౌట్) మెరుపులు మెరిపించారు. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్, సిద్దార్థ్, దిగ్వేష్, ఆవేష్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.

సంక్షిప్త స్కోర్లు:

కేకేఆర్: 181/4 (20 ఓవర్లలో) - రఘువంశీ 45, రహానే 41.

లక్నో: 182/7 (20 ఓవర్లలో) - ముకుల్ చౌదరి 54 నాటౌట్, ఆయుష్ బదోని 54.

# పసిడి వేటలో జ్యోతి సురేఖ బృందం



**ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్లో భారత మహిళల జట్టు**

అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు మరోసారి అమ్ములపొది నుంచి అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 మహిళల కాంపౌండ్ విభాగంలో భారత త్రయం... జ్యోతి సురేఖ, ప్రగతి, మధుర అప్రతిహత విజయాలతో ఫైనల్లోకి దూసుకెళ్లారు.

సెమీఫైనల్ పోరులో భారత జట్టు అత్యంత పట్టుదలగా ఆడి టర్కీ జట్టును 233-230 పాయింట్ల తేడాతో మట్టికరిపించింది. అంతకుముందు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లోనూ డెన్మార్క్‌పై 235-234 పాయింట్ల స్వల్ప తేడాతో విజయం సాధించి ఒత్తిడిలోనూ అద్భుత ప్రదర్శన చేయగలమని నిరూపించారు.

జట్టుగా రాణించడమే కాకుండా వ్యక్తిగత విభాగాల్లోనూ భారత షూటర్లు దూసుకుపోతున్నారు

జ్యోతి సురేఖ, ప్రగతి: తమ ర్యాంకింగ్స్ ఆధారంగా నేరుగా రెండో రౌండ్‌కు (బై) అర్హత సాధించారు.

మధుర: తొలి రౌండ్లో బ్రిటన్‌కు చెందిన గ్రేస్ చాపెల్‌పై 143-141తో విజయం సాధించి ముందంజ వేశారు.

అదితి: ఎల్ సాల్వెడార్‌కు చెందిన సోఫియా రియోజ్‌ను 146-138తో ఓడించి సత్తా చాటారు.

ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే భారత మహిళల జట్టు పసిడి పతకాన్ని ముద్దాడడం ఖాయంగా కనిపిస్తోంది. ఫైనల్లోనూ ఇదే తరహా ప్రదర్శన కొనసాగించి భారత్ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని కోరుకుందాం.

# అక్షర్ పటేల్ 'బిగ్ హార్ట్'

ముంబై/న్యూఢిల్లీ: ఐపీఎల్ అంటే కేవలం పరుగుల వేట, వికెట్ల పతనం మాత్రమే కాదు... క్రీడాకారుల మధ్య ఉండే స్నేహానికి కూడా వేదికని మరోసారి నిరూపితమైంది. తాజాగా గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఒక అద్భుత దృశ్యం క్రికెట్ అభిమానుల మనసు గెలుచుకుంది.



ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కేవలం 20 బంతుల్లోనే 41 పరుగులు చేసి మెరుపుదాడి చేశాడు. జట్టును గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్న మిల్లర్ చివరి బంతి వరకు పోరాడాడు. అయితే ఆఖరి బంతికి భారీ షాట్ ఆడి విజయాన్ని అందుకోవాలన్న అతని ప్రయత్నం ఫలించలేదు. దీంతో ఢిల్లీ జట్టు స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. తన జట్టును గెలిపించలేకపోయానన్న ఆవేదనతో మిల్లర్ మైదానంలోనే తీవ్ర నిరాశకు లోనయ్యాడు.

మిల్లర్ బాధలో ఉండటం చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మ్యాచ్ ముగిసిన వెంటనే నేరుగా అతని వద్దకు వెళ్లాడు. ఓటమి భారంతో కుంగిపోయిన మిల్లర్‌ను అక్షర్ దగ్గరకు తీసుకుని హత్తుకున్నాడు. అతని అద్భుతమైన పోరాటాన్ని అభినందిస్తూ ఓదార్పునిచ్చాడు.

ఈ అరుదైన దృశ్యానికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. "క్రికెట్ అంటే కేవలం గెలుపు ఓటములు మాత్రమే కాదు.. అంతకు మించిన స్నేహం" అంటూ అభిమానులు అక్షర్ పటేల్ ప్రవర్తనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రత్యర్థి ఆటగాడైనా, తోటి క్రీడాకారుడి బాధను పంచుకున్న అక్షర్ తీరు అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# ఐపీఎల్ 2026లో బీసీసీఐ 'మాస్టర్ స్ట్రోక్'

**డ్రింక్స్ బ్రేక్, సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లపై ఉక్కుపాదం**

ముంబై: ఐపీఎల్ 19వ సీజన్ రసవత్తరంగా సాగుతున్న తరుణంలో మైదానంలో క్రమశిక్షణపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ వేగాన్ని తగ్గించే 'స్లో ప్లే'కి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్లేయింగ్ కండిషన్స్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తూ కొత్త నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చింది.

**డ్రింక్స్ పంపిణీపై కఠిన ఆంక్షలు!**

సాధారణంగా ఫీల్డింగ్ చేసే జట్టు వ్యూహాలను మార్చుకోవడానికి లేదా సమయాన్ని వృధా చేయడానికి 'డ్రింక్స్' పేరుతో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లను లోపలికి పంపిస్తుంటాయి. ఇకపై ఇది సాధ్యం కాదు.

అంపైర్లదే అంతిమ నిర్ణయం: అంపైర్ అనుమతి లేకుండా ఒక్క నీళ్ల బాటిల్ కూడా బౌండరీ లైన్ దాటడానికి వీల్లేదు.

కేవలం అప్పుడే అనుమతి: వికెట్ పడినప్పుడు లేదా బౌండరీ అంచున ఉన్న ప్లేయర్ల వద్దకు మాత్రమే డ్రింక్స్ తీసుకెళ్లాలి. అనవసరంగా పిచ్ మధ్యలోకి వెళ్తే పెనాల్టీలు తప్పవు.

మస్ట్ అటెన్షన్: డ్రింక్స్ తెచ్చే ఆటగాడు కచ్చితంగా సరైన క్రికెట్ దుస్తులు మరియు 'బిబ్స్' ధరించాలి.

**'మెసెంజర్' వ్యవస్థకు బ్రేక్!**

కోచ్‌లు, మేనేజ్‌మెంట్ ఇచ్చే సందేశాలను మాటిమాటికీ కెప్టెన్‌కు చేరవేసే ప్లేయర్ల కదలికలపై బీసీసీఐ దృష్టి సారించింది.

బిబ్స్ తప్పనిసరి: మైదానంలో లేని ఆటగాళ్లు లేదా డ్రింక్స్ మోసేవారు కచ్చితంగా 'టీమ్ ట్రైనింగ్ బిబ్' ధరించాలి. దీనివల్ల ఫీల్డర్లకు, బయట ఉన్న వారికి మధ్య అంపైర్లకు ఎటువంటి గందరగోళం ఉండదు.

వ్యూహాలకు చెక్: డ్రింక్స్ సాకుతో కెప్టెన్లకు వ్యూహాలు అందించే పద్ధతికి ఈ కొత్త రూల్స్‌తో బీసీసీఐ గట్టి షాక్ ఇచ్చింది.

**ఎందుకీ నిర్ణయం?**

మ్యాచ్‌లు నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు సాగుతుండటం, టీవీ బ్రాడ్‌కాస్టింగ్, ఫ్యాన్స్‌కు ఇబ్బందిగా మారుతోంది. ఈ 'టైమ్ వేస్ట్' తంతును అరికట్టి ఆటను మరింత వేగవంతం చేయడమే బీసీసీఐ అసలు ప్లాన్. అయితే మధ్యలో ఇలాంటి నిబంధనలు తీసుకురావడంపై ఫ్రాంచైజీలు కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నా క్రీడా స్ఫూర్తిని కాపాడ్డంలో కీలకమవుతుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చీకట్లోంచి వెలుగుల ప్రస్థానానికి!



**బంగారు పతకాలతో మెరుస్తున్న సిక్కోలు యువ కెరటం**

**పారాలింపిక్స్‌లో పతకమే లక్ష్యమంటున్న అంబటి స్వరాజ్**

ఆ కుర్రాడికి లోకం చీకటి.. కానీ అతని ఆశయం వెలుగుల ప్రస్థానం. అడుగు వేయడానికి ఊతకర్ర కాదు... అద్భుతాలు చేయడానికి పట్టుదలే ఆయుధంగా మార్చుకున్నాడు. విధి కంటిచూపును లాగేసుకున్నా విజయాల వేటలో తలవంచని ధీశాలిగా నిలిచాడు అంబటి స్వరాజ్. సిక్కోలు (శ్రీకాకుళం) మట్టిలో పుట్టి జాతీయ వేదికలపై బంగారు పతకాలతో మెరుస్తున్న ఈ యువ అథ్లెట్ జీవిత క(గా)థ ప్రతి ఒక్కరికీ ఒక పాఠం. చీకటిని జయించి వెలుగు శిఖరాలను అధిరోహిస్తున్న స్వరాజ్ ప్రయాణం లక్షలాది మందికి కొండంత స్ఫూర్తిగా నిలుస్తోంది.

**నిశబ్దాన్ని చీల్చుకుంటూ..**

శ్రీకాకుళం జిల్లా దేవపురం గ్రామంలో ఒక సాధారణ జేసీబీ డ్రైవర్ శ్యామలరావు, టీచర్ జ్యోతి దంపతులకు జన్మించిన స్వరాజ్ జీవితం నాలుగో తరగతి వరకు సాఫీగానే సాగింది. ఆ తర్వాత ప్రకృతి అతనిపై పగ చూపింది. మెల్లగా చూపు కోల్పోతున్న కొడుకును చూసి ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. కానీ కన్నీళ్లు కార్చడం కంటే కొడుకును 'కార్యశూరుడి'గా మార్చడమే మిన్న అని భావించారు. హైదరాబాద్‌లోని నేత్ర విద్యాలయంలో చేర్చడం అతని జీవితాన్ని మలుపు తిప్పింది.

**రికార్డుల వేటలో 'స్వరాజ్' ప్రస్థానం:**

పరుగు పందెంలో గాలివేగంతో పోటీ పడటం, లాంగ్ జంప్‌లో గగన విహారం చేయడం స్వరాజ్‌కు అలవాటుగా మారింది. ఈనాడు 'లక్ష్య' ప్రోత్సాహంతో తన ప్రతిభకు మెరుగులు దిద్దుకున్న ఈ యోధుడు పతకాల వేట ఆరంభించాడు.

'స్వర్ణ యుగం: 2023లో బెంగళూరులో, 2025లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధించాడు.

సిల్వర్ మెరుపులు: ఖేలో ఇండియా, చెన్నై జాతీయ పారా గేమ్స్‌లో రజత పతకాలు కైవసం చేసుకున్నాడు.

తాజా సంచలనం: మార్చిలో భువనేశ్వర్‌లో జరిగిన 24వ జాతీయ పోటీల్లో లాంగ్ జంప్‌లో స్వర్ణం సాధించి పారాలింపిక్స్ రేసులో నిలిచాడు.

అంతర్జాతీయ అనుభవం: దుబాయ్ యూత్ ఆసియా పారా గేమ్స్‌లో టాప్-5లో నిలిచి ప్రపంచ స్థాయి క్రీడాకారులతో తలపడగలనని నిరూపించాడు.

**లక్ష్యం: 2028 పారాలింపిక్స్**

వైకల్యం అనేది కేవలం శారీరక పరిమితి మాత్రమేనని, మనసుంటే మార్గం ఉంటుందని స్వరాజ్ నిరూపిస్తున్నాడు. ప్రస్తుతం అతని కళ్ల ముందు ఉన్న ఏకైక లక్ష్యం 2028 పారాలింపిక్స్. అక్కడ భారత పతాకాన్ని ఎగురవేసి తన తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని చూడటమే తన ధ్యేయమని స్వరాజ్ గర్వంగా చెప్తున్నాడు.

# కొడుకు సినిమాకు 'మిస్టర్ పర్ఫెక్ట్' టచ్!

### క్లైమాక్స్ డైరెక్ట్ చేసిన అమీర్‌ఖాన్



బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్‌ఖాన్ తన తనయుడు జునైద్ ఖాన్ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. జునైద్ హీరోగా, సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న 'ఏక్ దిన్' చిత్రంపై అమీర్ ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారు. ఈ సినిమా క్లైమాక్స్ ఆశించిన స్థాయిలో రాకపోవడంతో అమీరే ఆ సన్నివేశాలను స్వయంగా రీ-డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. థాయ్ సూపర్ హిట్ మూవీ 'వన్ డే'కి రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రం రషెస్ చూసిన అమీర్, ముగింపు ఘట్టాలు ఇంకా ఎమోషనల్‌గా ఉండాలని భావించారు. దర్శకుడు సునీల్ పాండేతో చర్చించి, క్లైమాక్స్ సీన్లను అమీర్‌ఖాన్ స్వయంగా తిరగరాసి చిత్రీకరించారు. ఈ సినిమాలో సాయి పల్లవి వంటి ప్రతిభావంతురాలైన నటి ఉండటంతో ఆమె నటనకు తగ్గట్టుగా క్లైమాక్స్ మరింత బలంగా ఉండాలని అమీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**కొడుకు కెరీర్ కోసం తండ్రి తపన!**

జునైద్ తొలి చిత్రం 'మహారాజ్' ఆశించిన విజయం సాధించక పోవడంతో రెండో సినిమా విషయంలో అమీర్‌ఖాన్ ఎక్కడా రాజీ పడకూడదని ఫిక్స్ అయ్యారు. నేపోటిజం చర్చలు సాగుతున్నా.. తన కొడుక్కు కేవలం అవకాశం ఇవ్వడమే కాకుండా కంటెంట్ నాణ్యత విషయంలో కూడా తండ్రిగా అండగా నిలుస్తూ అమీర్ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

**తారాగణం:** జునైద్ ఖాన్, సాయిపల్లవి.
**నిర్మాణ పర్యవేక్షణ:** మన్సూర్ ఖాన్ (అమీర్ సోదరుడు).
**విడుదల:** మే 1, 2026.

సాయి పల్లవికి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడంతో తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు ఉన్నాయి. మరి 'మిస్టర్ పర్ఫెక్ట్' వేలు పడిన ఈ క్లైమాక్స్ వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూద్దాం.

# వినూత్న ప్రయోగం

### 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' నేడే విడుదల!

తమిళ సినీ పరిశ్రమలో విభిన్నమైన కాన్సెప్ట్‌లతో సినిమాలు వస్తూనే ఉంటాయి. అదే కోవలో సైన్స్ ఫిక్షన్, రొమాంటిక్ కామెడీ మేళవింపుతో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం పలు వాయిదాల తర్వాత ఎట్టకేలకు నేడు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**2035కి టైమ్ ట్రావెల్.. మొబైల్ ఫోనే కీలకం!**

ఈ సినిమా కథాంశం చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఒక యువకుడు భవిష్యత్తు టెక్నాలజీ కలిగిన మొబైల్ ఫోన్ ద్వారా 2035వ సంవత్సరానికి టైమ్ ట్రావెల్ చేస్తాడు. తను కోల్పోయిన ప్రేమను వెతుక్కునే క్రమంలో అతనికి ఒక'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' పరిచయమవుతుంది. అక్కడ ప్రేమ, బ్రేకప్‌లు, రిలేషన్ షిప్స్ అన్నీ ఇన్సూరెన్స్ పాలసీల రూపంలో ఉండటం ఈ సినిమాలోని ప్రధాన హైలైట్.

**తారాగణం, సాంకేతిక నిపుణులు:**

నటీనటులు: ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి, ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమన్ తదితరులు
**సంగీతం:** రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్.
**నిర్మాణం:** రౌడీ పిక్చర్స్ (నయనతార), సెవెన్ స్క్రీన్ స్టూడియోస్.
**సినిమాటోగ్రఫీ:** రవి వర్మన్.

'ప్రదీప్ నటనలో ఒక మ్యాజిక్ ఉంటుంది. తను పని పట్ల చూపించే అంకితభావం, అతనిలోని ఫైర్ ఈ సినిమాలో స్పష్టంగా కనిపిస్తాయి." అంటూ సినిమా విడుదల సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కృతిశెట్టి హీరో ప్రదీప్‌పై ప్రశంసలు కురిపించారు. "నటిగా నేనే ఈ సినిమా చూస్తున్నప్పుడు అతని నటనకు ఆకర్షితురాలినయ్యాను" అని కృతి పేర్కొన్నారు.

ప్రస్తుతకాలంలో మొబైల్ ఫోన్ మన జీవితంలో ఎంతటి ప్రాధాన్యత సంతరించుకుందో చూపిస్తూనే భవి ష్యత్తు కోణంలో ఈ సినిమా ను అత్యంత ఆసక్తి కరంగా తెరకెక్కించారు. రొమాన్స్, కామెడీ, సైన్స్ ఫిక్షన్ ఇష్టపడే ప్రేక్షకు లకు 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ఒక సరికొత్త అనుభూతి అందించబోతోంది.




# నువ్వే బ్లాక్‌బస్టర్

*నిర్మాత సుప్రియపై సమంత ప్రశంసల జల్లు*

*'డెకాయిట్' టీమ్‌కు బెస్ట్ విషెస్*



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ నటిస్తున్న లేటెస్ట్ సెన్సేషన్ 'డెకాయిట్' విడుదలకు సిద్ధమైంది. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్‌కు చిత్ర పరిశ్రమ నుంచి మద్దతు లభిస్తోంది. తాజాగా స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియా వేదికగా ఈ చిత్ర బృందానికి తన మద్దతు ప్రకటించారు.

**నిర్మాత పట్టుదలే ఈ సినిమాకు ప్రాణం**

ఈ చిత్ర నిర్మాత సుప్రియ యార్లగడ్డనుద్దేశించి సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. "సుప్రియ... డెకాయిట్ కోసం నువ్వు ఎంతగా కష్టపడ్డావో, సినిమాపై నీకున్న అంకితభావం ఏంటో నేను స్వయంగా చూశాను. నీ పట్టుదలకు దక్కే ప్రతిఫలం ఈ సినిమా భారీ విజయం కావాలి. ఈ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌కు నువ్వు అన్ని విధాలా అర్హురాలివి" అంటూ సమంత ఆకాంక్షించారు.

**సినిమాపై భారీ అంచనాలు**


వారణాసి నేపథ్యంలో సాగే ఈ మిస్టరీ యాక్షన్ డ్రామాలో అడివి శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తుండగా బాలీవుడ్ ప్రముఖ నటుడు అనురాగ్ కశ్యప్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.

విడుదల తేదీ: ఏప్రిల్ 10
దర్శకత్వం: షానియల్ డియో.
నటీనటులు: అడివి శేష్, మృణాల్ ఠాకూర్, అనురాగ్ కశ్యప్.
బ్యానర్: అన్నపూర్ణ స్టూడియోస్, సుప్రియ యార్లగడ్డ.

ప్రచార చిత్రాలతోనే క్యూరియాసిటీ పెంచిన 'డెకాయిట్', బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల ప్రకటన

### టాలీవుడ్‌ను వరించిన పురస్కారాలు




ముంబై/హైదరాబాద్: భారతీయ చలనచిత్ర రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని 12 భాషా చిత్ర పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ తొలి ఎడిషన్ విజేతల జాబితాను విడుదల చేసింది. మొత్తం 25 విభాగాల్లో ప్రకటించిన ఈ అవార్డుల్లో తెలుగు సినిమా ప్రాభవం స్పష్టంగా కనిపించింది.

***ఉత్తమ నటుడు:*** నాగ చైతన్య ('తండేల్' చిత్రంలో నటనకు)

***ఉత్తమ చిత్రం:*** మిరాయ్ (పీపుల్ మీడియా ఫ్యాక్టరీ)

***ఉత్తమ దర్శకుడు:*** అనిల్ రావిపూడి ('సంక్రాంతికి వస్తున్నాం')

***ఉత్తమ నటి:*** రష్మిక మందన్న ('ది గర్ల్‌ఫ్రెండ్')

***ఉత్తమ హాస్య నటుడు:*** రేవంత్ (బుల్లి రాజు) 'సంక్రాంతికి వస్తున్నాం'

***ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్:*** పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, డెక్కన్ డ్రీమ్స్ (మిరాయ్)

***ఉత్తమ పరిచయ దర్శకుడు:*** రామ్ జగదీష్ (సినిమా: కోర్ట్)

***జాతీయ స్థాయిలో ప్రధాన విజేతలు:***

ఉత్తమ నటుడు (హిందీ)-రణవీర్ సింగ్-(ధురంధర్)హిందీ

ఉత్తమ నటి (హిందీ)-యామీ గౌతమ్ (హక్)-హిందీ

ఉత్తమ నటుడు (కన్నడ)-రిషబ్ శెట్టి-(కాంతార: చాప్టర్ 1)-కన్నడ

ఉత్తమ నటుడు (తమిళం)-దుల్కర్ సల్మాన్-(కాంత) తమిళం

ఉత్తమ దర్శకుడు (తమిళం)-మారి సెల్వరాజ్ (బైసన్)-తమిళం

సాంకేతిక విభాగాల హైలైట్స్:

***సంగీతం:*** 'సయ్యారా' (హిందీ) చిత్రానికి విశాల్ మిశ్రా, మిథున్ బృందానికి అవార్డు దక్కింది.

***సింగర్స్:*** ఉత్తమ గాయకుడిగా విశాల్ మిశ్రా, గాయనిగా శ్రేయా ఘోషల్ (సయ్యారా) ఎంపికయ్యారు.

***కొరియోగ్రఫీ:*** 'కూలీ' చిత్రానికి శాండీ మాస్టర్ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా నిలిచారు.

***యాక్షన్:*** 'కాంతార-చాప్టర్ 1' చిత్రానికి టోడర్ లాజరోవ్ ఉత్తమ ఫైట్ మాస్టర్‌గా ఎంపికయ్యారు.

భారతీయ సినీ దిగ్గజాలతో కూడిన జ్యూరీ ప్యానెల్ ఎంతో నిశితంగా పరిశీలించి ఈ విజేతలను ఎంపిక చేసింది.

ఈ పురస్కారాల ప్రదానోత్సవం ఈ నెల 16న ముంబైలో కనుల పండువగా జరగనుంది. దేశవ్యాప్త సినీ ప్రముఖులు హాజరయ్యే ఈ వేడుక భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# నేహా అందాల విందు

టాలీవుడ్ డెబ్యూతోనే కుర్రకారు మనసు గెలుచుకున్న బ్యూటీ నేహా శర్మ సోషల్ మీడియాలో తన గ్లామర్ పవర్ చూపిస్తోంది. వయసు పెరుగుతున్న కొద్దీ తన ఫిట్‌నెస్‌తో మరింత యంగ్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన వెస్ట్రన్ అవుట్‌ఫిట్ ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

**వైల్డ్ అండ్ బోల్డ్.. నెటిజన్లు ఫిదా!**

స్టైలిష్ వెస్ట్రన్ డ్రెస్‌లో నెహా శర్మ అల్ట్రా మోడ్రన్ లుక్‌లో మెరిసిపోతోంది. ఈ ఫఒటోలకు ఆమె ఇచ్చిన క్యాప్షన్ మరింత ఆసక్తికరంగా ఉంది. "వైల్డ్లీ డెల్యూషనల్.. అండ్ ఐ లైక్ ఇట్ లైక్ దట్" అంటూ క్రేజీగా పేర్కొంది. ముఖ్యంగా ఆమె స్టైలింగ్, టోన్డ్ లెగ్స్ కనిపిస్తూ ఇచ్చిన పోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఈ ఫొటోలకు షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లు వచ్చి చేరాయి. డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'చిరుత' సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన నేహా... మొదటి సినిమాతోనే స్టార్ ఇమేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌కు చెక్కేసిన ఈ భామ అక్కడ వరుస హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. అయితే ఇప్పటికీ తెలుగు ప్రేక్షకులు ఆమెను వెండితెరపై చూడాలని కోరుకుంటూనే ఉన్నారు.

